ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


విజన్ ఆంధ్ర
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

బుధవారం 18 మార్చి 2026 | సంపుటి: 27 సంచిక: 311
Wednesday 18 march 2026 | Vol.No 27 Issue No .311
హైదరాబాద్ | Hyderabad
⇨ పేజీలు: 12+12
⇨ వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం

- కాబూల్ ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి
- దాడిలో 400 మంది మృత్యువాత
- మంటల్లో చిక్కుకున్న ఆస్పత్రి భవనం
- దాడి ఘటనను తోసిపుచ్చిన పాక్ ప్రభుత్వం



మిగతా 10లో..

## మీ సాయం మాకక్కర లేదు..

- అమెరికా చాలా శక్తివంతమైన దేశం
- హార్మోజ్ జలసంధి వ్యవహారం చూసుకుంటాం
- మిత్ర దేశాలకు ట్రంప్ ఘాటు హెచ్చరిక



మిగతా 10లో..



## నందిని సిధారెడ్డికి సీఎం రేవంత్ అభినందనలు

హైదరాబాద్,మార్చి17: ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం-2025 లభించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నందిని సిధారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కరోనా మహమ్మారి కాలంలో మానవాళి ఎదుర్కొన్న సంక్షోభాలను, మానవ సంబంధాల విచ్ఛిన్నతలను అనిమేష కవితా సంపుటిలో హృద్యంగా తెలియజేసిన మానవతావాది సిధారెడ్డి అని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో అక్షరాలను ఆయుధాలుగా మలిచి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని వ్యాప్తి చేసిన మిగతా 2లో..

# రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి బాటలు

- 61 వేల మంది రైతులకు 'ఫార్మర్ కిట్ల' పంపిణీ ప్రారంభం
- రైతు నేస్తం 86వ ఎపిసోడ్ వేదికగా కార్యక్రమం
- ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని రైతులకు పిలుపు
- 20 నుండి 22 వరకు ఘనంగా 'రైతు మహోత్సవం'
- 22న నర్మెట్టలో సిఎం చేతుల మీదుగా రైతుభరోసా విడుదల
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్,మార్చి17 : జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నేడు సచివాలయ ప్రాంగణం నుండి నిర్వహించిన 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్ 86వ ఎపిసోడ్ ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంపిక చేసిన రంగారెడ్డి జిల్లాకు చెందిన రైతులకు ప్రత్యేక 'ఫార్మర్ కిట్లను' అందజేసి రాష్ట్రవ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రసాయన ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వాడకం వల్ల మానవ ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు వాతావరణం కలుషితం అవుతున్న తరుణంలో, మన పూర్వీకులు ఆచరించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులే రైతులకు, సమాజానికి క్షేమకరమని ఆయన నొక్కి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 489 క్లస్టర్లను గుర్తించి, ఒక్కో క్లస్టర్ నుండి 125 మంది చొప్పున మొత్తం 61,125 మంది రైతులను ఈ పథకం కోసం ఎంపిక చేశారు. వీరికి అవగాహన మిగతా 2లో..

## కెటిఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు

- గత ప్రభుత్వ పాపాలను మరచి మాట్లాడొద్దు
- ఏమేం చేశామో లెక్కలతో సహా వివరిస్తామన్న భట్టి



హైదరాబాద్,మార్చి17 :గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ మాట్లాడుతున్నంత సేపు మంత్రులు పలు అంశాల్లో తిప్పి కొట్టారు. గత హయాంలో చేసిన తప్పులు మరచి, ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. చేస్తున్న అభివృద్ధిని అభినందించి, తగిన సూచనలు చేస్తే మంచిదని అన్నారు. కేటీఆర్ దారి తప్పి మాట్లాడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. 'పదేళ్లు అధికారంలో ఉండి మహిళా మిగతా 2లో..

## ఫిరాయింపులపై కెటిఆర్ ప్రస్తావన

- తీర్పు చదవకుండా వ్యాఖ్యలు సరికాదన్న స్పీకర్
- స్పీకర్‌ను తప్పుపడతారా అంటూ పొంగులేటి ఫైర్



హైదరాబాద్,మార్చి17 :పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీలో మాజీ మంత్రి కేటీఆర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య మాటల యుద్ధం సాగింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్ పై స్పీకర్ తీర్పును కేటీఆర్ ప్రస్తావించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే దానం కాంగ్రెస్ బీ ఫామ్ పై ఎంపీగా పోటీ చేశారని అన్నారు. దానం పార్టీ మారినట్లు ఆధారలు లేవని స్పీకర్ తీర్పు చెప్పడాన్ని తప్పుబట్టారు. అయితే కేటీఆర్ మిగతా 2లో..

## అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం

- సిఎం రేవంత్‌ను తీసుకు వస్తా
- కెసిఆర్‌ను మీరు తీసుకు రావాలి
- మండలిలో మహేశ్ గౌడ్ ఆవేశపూరిత ప్రసంగం



హైదరాబాద్,మార్చి17 : అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం..అందుకు మీరు సిద్దమేనా అంటూ శాసన మండలిలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ, తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ చేశారు. మొయినాబాద్ ఫామ్ హౌజ్ డ్రగ్స్ కేసు సిగ్గు చేటని, బిఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. గత పదేళ్లలో గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలు విస్తృతంగా వ్యాపించాయని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులందరూ డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మిగతా 2లో..

## కాంగ్రెస్‌లో చిచ్చు పెడుతున్నదే ఎమ్మెల్యే సంజయ్

- తనతో కలసి పనిచేయాలనడానికి ఆయన ఎవరు?
- ఇంతకు ఆయన ఏ పార్టీకి చెందిన వారో చెప్పాలి
- నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ బంధాన్ని తెంపే కుట్ర
- తాను పార్టీ మారితే అందుకు కారణం సంజయ్ మాత్రమే
- మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



జగిత్యాల,మార్చి17 : తనను కాంగ్రెస్ నుంచి బయటకు పంపింఏందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌ను ఎవరో వెనక ఉండి ప్రోత్సహిస్తున్నారని మాజీ ఎమ్మెల్జీ టి. జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనతో కలిసి పనిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తనకు ఆఫర్ ఇచ్చాడని సీనియర్ నేత, మాజీ మిగతా 10లో..

## రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళతాం

- అభివృద్ధి ఎజెండాగా మా ప్రయాణం
- జాతీయ పార్టీగా ఢిల్లీకి వెళుతూనే ఉంటాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,మార్చి17 : కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ.. ఈ విషయాన్ని కేటీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. టెక్నికల్‌గా మాట్లాడితే బీఆర్ఎస్ ఒక్క రూపాయి కూడా రుణం ఇవ్వలేదన్నారు. మహిళలంటే ఎందుకు మిగతా 2లో..

## రాష్ట్రంలో 14వేల టన్నుల ఎల్పీజీ గ్యాస్

- మరో 15 రోజులకు అవసరమైన నిల్వలు
- త్వరలోనే మరింత గ్యాస్ సరఫరా
- కేజీ బేసిన్ గ్యాస్‌ను పైప్డ్ నెట్‌వర్క్ పెంచాలి
- ప్రజలు పానిక్ కాకుండా చైతన్య పరచాలి
- అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు సూచన
- మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రి నాదెండ్ల



అమరావతి,మార్చి17 :రాష్ట్రంలో ప్రస్తుతం 14వేల టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. మరికొన్ని టన్నుల గ్యాస్ త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఇబ్బందుల్లేవని, ఆస్పత్రులు, హాస్టళ్లు, ఆలయాలకు మిగతా 10లో..

## సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది



- సిఎం సంతకానికే దిక్కులేకపోతే ఎలా
- ఎక్కడ పోయిందో సిట్ ద్వారా వెతికి పట్టండి
- ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది నిజం కాదా
- గత గవర్నర్ ప్రసంగాలకు..నేటికి ఏం తేడా
- గవర్నర్ ప్రసంగంలోనే తప్పలు దొర్లితే ఎలా
- ఐటి సెక్రటరీ ఎవరో వారిని తొలగించండి
- ఢిల్లీకి వెళ్లి నిధులు తేకుండా..నిధులు ఇచ్చి వస్తున్నారు
- 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుంది
- కాంగ్రెస్ గ్యారెంటీలకు..ప్రభుత్వానికి జీరో వాల్యూ
- ధన్యవాద తీర్మానంపై ఎందుకు ధన్యవాదాలు తెలపాలి
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై కెటిఆర్ విసుర్లు

హైదరాబాద్,మార్చి17 : తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాటల యుద్ధం నడిచింది. చర్చలో కెటిఆర్ మాట్లాడుతుండగా పలు సందర్భాల్లో మంత్రులు ఆయన ప్రసంగానికి అడ్డుపడ్డారు. ఈ క్రమంలో నేనే మిగతా 2లో..

## భారత రాష్ట్రపతి చేతుల మీదుగా సిల్వర్ జూబ్లీ అక్షయ పాత్ర బిలియన్ భోజన సేవ



హైదరాబాద్,మార్చి17 (విజన్ ఆంధ్ర) : భారత ప్రభుత్వ ప్రధాన పథకం పీఎం పోషణ్‌లో అమలు భాగ స్వామిగా అక్షయ పాత్ర దేశ వ్యాప్తంగా, ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న పిల్లలకు తాజా పోషకాహార భోజనాన్ని అందిస్తోంది, ప్రస్తుతం పదఆరు రాష్ట్రాలు మరియు మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 78 కేంద్రాల ద్వారా రోజుకు 23.5 లక్షల మంది పిల్లలకు భోజనం అందిస్తూ, 2030 నాటికి రోజుకు 30 లక్షల మంది పిల్లలకు సేవలను విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది, ప్రస్తుతం తెలంగాణలో అక్షయ పాత్ర 5 కేంద్రీకృత వంటశాలల ద్వారా రోజుకు సుమారు 2.5 లక్షల మంది విద్యార్థులకు పోషకాహార భోజనం అందిస్తోంది, ఈ సందర్భంగా భారత రాష్ట్రపతి మిగతా 2లో..

## గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్

- విలువలు,విశ్వసనీయత మీద పుట్టిన వైఎస్సార్‌సీపీ
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన కూటమి
- మన పాలనలో క్యాలండర్ ప్రకారం హామీల అమలు
- గ్రాస్ అప్పులు రెండేళ్లకే రూ.3.30లక్షల కోట్లు దాటాయి
- మనం మంచి చేశాం కనకనే ప్రతి ఇంట్లో పాలనపై చర్చ
- ఇక మిగిలి ఉన్నది రెండేళ్లే...చివరి ఏడాది ఎన్నికలు
- మధ్యలో నా పాదయాత్రతో ప్రజల్లో చైతన్యం తెస్తా
- మరింత పట్టుదలగా మనం ప్రజల్లోకి వెళ్లగలగాలి
- ఒంగోలు పార్టీ కేడర్‌తో సమావేశంలో వైఎస్ జగన్



అమరావతి,మార్చి17 :గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ జగన్‌ది మాత్రమే కాదు.. వైఎస్సార్‌సీపీ అంతా కలిసి కట్టుగా నిర్మించుకున్నాం. వైఎస్సార్‌సీపీ విలువలు,విశ్వసనీయత మీద పుట్టింది. అదే పునాదుల మీద కొనసాగుతోంది. గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్.మనం మంచి చేశాం. కాబట్టే ప్రజలతో కలిసి ముందుకెళ్తున్నాం. మన పాలనకు, బాబు పాలనకు మిగతా 2లో..

## కూకట్‌పల్లి లో రూ. కోటి దోపిడీని ఛేదించన పోలీసులు

- 24 గంటల్లోనే నిందితుల అరెస్ట్ రూ.77 లక్షల స్వాధీనం
- హవాలా నగదుపై అంతర్గత కుట్ర వెలుగులోకి...



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చి 17: కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన రూ. కోటి దోపిడీ కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. కూకట్‌పల్లి పోలీసులు, సీసీఎస్ బాలానగర్ బృందాల సమన్వయంతో 24 మిగతా 2లో..

## కూకట్‌పల్లి లో రూ. కోటి దోపిడీని ఛేదించన పోలీసులు

గంటల్లోనే నిందితులను అరెస్ట్ చేసి, దోపిడీ సొమ్ములో భాగంగా రూ.77,78,195 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కూకట్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిసిపి రితి రాజ్ వివరాలను వెల్లడించారు.. బహదూర్‌పురాకు చెందిన మహ్మద్ అజీముద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అతడు తన సహచరుడు మహ్మద్ ఖుస్రుద్దీన్‌తో కలిసి వివిధ వ్యక్తుల వద్ద నుంచి హవాలా రూపంలో నగదు సేకరించే పనులు నిర్వహిస్తున్నాడు. ఈ ప్రక్రియలో టోకెన్‌గా రూ.10 నోటు చూపించి నగదు స్వీకరించే విధానం ఉండేది. ఈ నేపథ్యంలో ఖుస్రుద్దీన్‌కు ఆ నగదు అక్రమమని తెలుసుకొని, దానిని దోచుకోవాలని యోచించాడు. డ్రైవర్‌గా పనిచేస్తున్న ఒమర్ షరీఫ్‌తో సంప్రదించి పథకం రచించాడు. అనంతరం సద్దాం, హమీద్‌తో పాటు మరికొందరిని ఈ దోపిడీలో భాగస్వామ్యం చేశాడు. మార్చి 17న యజమాని ఆదేశాల మేరకు అజీముద్దీన్, ఖుస్రుద్దీన్ కూకట్‌పల్లికి వెళ్లి రూ. కోటి నగదు సేకరించారు. అనంతరం తిరిగి వస్తుండగా పిల్లర్ నం.836 సమీపంలో నిందితులు ముందుగా పన్నిన ప్రణాళిక ప్రకారం మిరపపొడి చల్లి వారిపై దాడి చేశారు. దీంతో వారు అదుపుతప్పి కిందపడగా నగదు సంచిని అపహరించి పరారయ్యారు. ఘటనను గమనించిన పోలీసు సిబ్బంది వెంటనే అప్రమత్తమై ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అక్కడ వదిలి వెళ్లిన హోండా యాక్టివా ఆధారంగా నిందితులను గుర్తించారు. దర్యాప్తులో నిందితులు లక్నోకు పారిపోవడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుసుకొని, షంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పోలీసులు దాడి చేసి ఒమర్ షరీఫ్, సద్దాం, హమీద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఖుస్రుద్దీన్‌ను కూడా అరెస్ట్ చేశారు. ఈ కేసులో చోటు, సల్మాన్, ఘౌస్, జీషాన్, జమ్ము పరారీలో ఉన్నారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. పోలీసులు రూ.77,78,195 నగదు, హోండా యాక్టివా, ఐదు మొబైల్ ఫోన్లు, లక్నోకు విమాన టికెట్లు స్వాధీనం చేసుకున్నారు. డీసీపీ రితిరాజ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో, ఏసీపీలు మరియు సీసీఎస్ బృందాల సమన్వయంతో ఈ కేసును వేగంగా ఛేదించడంతో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

## భారత రాష్ట్రపతి చేతుల మీదుగా సిల్వర్ జూబ్లీ అక్షయ పాత్ర బిలియన్ భోజన సేవ

శ్రీమతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ విద్యా లక్ష్యాల పురోగతికి తోడ్పడుతూ 500 కోట్ల భోజనాలను అందించడం అక్షయ పాత్ర ఫౌండేషన్ సాధించిన విశేషమైన విజయంగా నిలిచి, ఈకార్యక్రమం థీమ్ సుపోషిత మరియు సుశిక్షిత భారతదేశం నుండి వికసిత భారతదేశం వరకు అనే భావన, 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణం కోసం పోషిత మరియు విద్యా వంతమైన సమాజం ప్రాముఖ్యతను తెలియ జేస్తోంది, పిల్లలకు సురక్షితమైన మరియు ప్రకాశ వంతమైన భవిష్యత్తు కల్పించడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే మనందరి సమిష్టి బాధ్యత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సామాజిక సంస్థలు, కార్పొరేట్ రంగం మరియు సమాజంలోని ప్రతి వర్గం కలిసి పని చేసినప్పుడు మాత్రమే రాబోయే తరాలకు బలమైన పునాది ఏర్పడుతుంది. ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మంచి ఆరోగ్యం మరియు పరి శుభ్రమైన సురక్షి తమైన వాతావరణం అందేలా పిల్లల సమగ్ర అభివృద్ధికి పునాది, విద్య వ్యక్తి జీవితంలో లభించే అవకాశాలను నిర్ణయించే సాధనం మరియు వారి విజయానికి మార్గం చూపిస్తుంది. ఇది మార్పు మరియు సాధి కారతకు ప్రభావ వంతమైన మాధ్యమంగా పనిచేస్తుంది, అక్షయ పాత్ర ఫౌండేషన్ తన సిల్వర్ జూబ్లీ సేవా ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటూ ఐదు బిలియన్ భోజనాల మైలురాయిని న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించి స్మరించుకుంది, ఈకార్యక్రమానికి భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పాల్గొన్నారు, ఈకార్యక్రమం అక్షయ పాత్ర స్థాపకుడు చైర్మన్ మధు పండిట్ దాస, వైస్ చైర్మన్ చంచలపతి దాసు, తెలంగాణ అధ్యక్షుడు సత్య గౌర చంద్ర దాస సమక్షంలో జరిగింది, వికసిత భారత్ కోసం సుపోషిత మరియు సుశిక్షిత భారత్ అనే అంశంతో జరిగిన ఈ వేడుకలో ట్రస్టీలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రముఖులు, ప్రజా విధాన నిపుణులు, దాతలు, భాగస్వాములు ఇతర కీలక వ్యక్తులు పాల్గొన్నారు, అక్షయ పాత్ర పథకం లబ్ధిదారులైన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి పిల్లలకు బహుమతులు అందజేసి, భోజనం వడ్డించారు.

## అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేద్దాం

తాను డ్రగ్ టెస్టుకు సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తానని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిద్ధమా? అని మహేష్ గౌడ్ సవాల్ విసిరారు. 'మీరు మీ నాయకుడిని డ్రగ్స్ టెస్టుకు తీసుకురండి. నేను మా సీఎం రేవంత్ రెడ్డిని తీసుకువస్తాను' అంటూ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో గత రెండేళ్లుగా డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటీవల డ్రగ్స్ కేసులో బీఆర్ఎస్‌కు చెందిన ఒక నాయకుడు పట్టుబడిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఆ పార్టీ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రశ్నించారు. ప్రజలకు, ముఖ్యంగా యువతకు సరైన సందేశం ఇవ్వాల్సిన బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. డ్రగ్స్ సమస్యపై శ్వేతపత్రం విడుదల చేయాలని కూడా కోరారు. డ్రగ్స్ కేసుల్లో ఎంత పెద్దవారైనా వదిలే ప్రసక్తే లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులకు బీ-ఫారమ్ ఇచ్చే ముందు డ్రగ్స్ టెస్టులు చేయాలని సూచించారు. కొందరు నాయకులు డ్రగ్స్ వ్యాపారంలో నేరుగా పాల్గొంటున్నారనే ఆరోపణలు కూడా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. గాంధీ విగ్రహం అంశంపై ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. మూసీ నది పరిస్థితిపై కూడా స్పందిస్తూ.. అభివృద్ధి లేకపోతే పెట్టుబడులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రానికి, దేశానికి సేవ చేసిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం తాత్కాలికమేనని, ప్రజలు వాస్తవాలను గుర్తిస్తారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వంద సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## నందిని సిధారెడ్డికి సీఎం రేవంత్ అభినందనలు

ఘనత సిధారెడ్డికి దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పలు కవితా సంపుటాలు, రచనలతో ఆధునిక తెలంగాణ సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన సాహితీవేత్తల్లో సిధారెడ్డి ముందువరుసలో ఉన్నారని సీఎం తెలిపారు.

## కెటిఆర్ విమర్శలను తిప్పికొట్టిన మంత్రులు

సాధికారతను గాలికి వదిలేశారు. మీ ఇంటి ఆడబిడ్డపై మీకు ఏ గౌరవం ఉందో రాష్ట్రమంతా చూస్తోంది. కానీ రాష్ట్ర మహిళల గౌరవంపై చిన్న చూపు వద్దు. రాష్ట్రాన్ని అభాసుపాలు చేయాలనే ఆలోచన మంచిది కాదని భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ది చేకూరుతుందనేది లెక్కలతో చెబుతామని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని వివరించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ప్రభుత్వాన్ని కేటీఆర్ విమర్శిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా అని ఉపముఖ్యమంత్రి ప్రశ్నించారు. రూ.22,500 కోట్లతో ఒక్కో నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో వేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'మీలా మేము ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఇవ్వకుండా వదల్లేదు. మూడు ఎకరాలు ఇస్తామని ఇవ్వకుండా వదిలేయలేదు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేయలేదు. మీరు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కడుతూనే ఈ పనులన్నీ చేస్తున్నాం' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఫిరాయింపులపై కెటిఆర్ ప్రస్తావన

వ్యాఖ్యలపై స్పందించిన స్పీకర్.. కేటీఆర్ జడ్జిమెంట్ మొత్తం చదవకుండా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. తనపై విమర్శలు చేసిన ప్రతీ సారి మీడియా ముందుకు వచ్చి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఉన్నత పదవిలో ఉన్న తనను అవమానించడం కరెక్ట్ కాదన్నారు. పార్టీ ఫిరాయింపులపై జడ్జిమెంట్ కాపీ పూర్తిగా చదివి మాట్లాడాలని కేటీఆర్ కు సూచించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. జడ్జి స్థానంలో ఉన్న స్పీకర్ నే ప్రశ్నించడం కరెక్ట్ కాదన్నారు. బీఆర్ఎస్ నిజాయితీగా ఉంటే ఎందుకు ఎన్నికల్లో ఓడిపోతుందని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ అని ఫైర్ అయ్యారు. అధికారంలో ఉన్నపుడు ఒకలా..ప్రతిపక్షంలో ఉన్నపుడు మరో విధంగా మాట్లాడటం కేటీఆర్ కే చెల్లుతుందన్నారు. కేటీఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా కౌంటర్ ఇచ్చారు. మీడియాతో మాట్లాడిన ఆయన.. పార్టీ ఫిరాయింపుల గురించి మీ నాన్నను అడగాలంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణలో కేసీఆర్ ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేసిన విధానాన్ని అడిగి తెలుసుకోవాలని సూచించారు.

# రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయానికి బాటలు

తో పాటుగా ఫార్మర్ కిట్లను అందజేశారు. 20, 21, 22 తేదీల్లో ప్రభుత్వం నిర్వహించనున్న 'రైతు మహోత్సవ' కార్యక్రమానికి రైతులు భారీగా తరలిరావాలని మంత్రి పిలుపునిచ్చారు. 50కి పైగా స్టాల్స్, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉంటుందని అన్నారు. 22న ముఖ్యమంత్రి చేతుల మీదుగా యాసంగి సీజన్ రైతు భరోసా నిధుల జమ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. ల్గ÷తులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని, పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుంటూ అధిక ఆదాయాన్ని గడించాలని మంత్రి ఆకాంక్షించారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమంలో లక్ష్యానికి మించి 110శాతం నమోదు చేసి దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలచి కేంద్ర ప్రభుత్వం ద్వారా 422.64 కోట్ల ప్రత్యేక ప్రోత్సాహకం పొందడంలో కీలక పాత్ర పోషించిన వ్యవసాయ విస్తరణ అధికారులు మండల వ్యవసాయ అధికారులు సహాయ సంచాలకులు జిల్లా వ్యవసాయ అధికారులను ఈ సందర్భంగా మంత్రి భినందించారు ప్రకృతి వ్యవసాయం రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయానికి పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని రైతులు ఈ విధానాన్ని అవలంబించాలని సూచించారు. రూ42 కోట్లతో ఈ పథకాన్ని అమలుచేస్తున్నట్లు, దానిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 489 క్లస్టర్లు దాదాపు 61,125 ఎకరాలలో ఈ సంవత్సరం ప్రకృతి వ్యవసాయం సాగు విధానంలోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికా చేయడం జరిగిందని అందుకు గాను 61,125 మంది రైతులను ఎంపిక చేసి రైతు వేదికలల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేసారు. అంతే గాక వీరికి సాగులో మరియు మార్కెటింగ్ లో తోడ్పడే విధంగా కృషిసఖి లను క్లస్టర్ కు ఇద్దరు చొప్పున నెలకి 5000 గౌరవ వేతనం ఇచ్చి నియమించడం జరిగిందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన బీజామృతం, జీవామృతం, దశపర్ణి వంటి జీవ ఉత్పాదకాలు స్వయంగా తయారు చేసుకోలేని రైతుల కోసం ప్రభుత్వం జీవ ఉత్పాదక తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఇందుకు రూ లక్ష కేటాయించినట్లు తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని నర్మెట్టలో రైతు మహోత్సవాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవంలో వ్యవసాయ, పశుసంవర్ధక మరియు అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడే దాదాపు 150 ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 22న నర్మెట్టలో ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా మొదటి విడుత రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 20,600/- కోట్ల రైతు రుణమాఫీ ఒకే దఫాలో విడుదల చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. అంతేగాక గతంలో ఎన్నడూ లేని విధంగా ఖరీఫ్ లో 9 రోజులలో 9000/- కోట్లు రైతు ఖాతాలలో జమ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది అని అన్నారు. అదేవిధంగా నూనె గింజలు, పప్పు దినుసులు, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు స్థిరమైన ఆదాయం అందించడంలో సహకరిస్తుందని, ప్రకృతి విపత్తులు, పక్షులు, జంతువుల వల్ల కలిగే నష్టాలు తక్కువగా ఉంటాయని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ అన్వేష్ రెడ్డి , తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ కార్యదర్శి కె.సురేంద్రమోహన్, వ్యవసాయ సంచాలకులు బి. గోపి పాల్గొన్నారు

# సిక్స్ ప్యాక్ ఫైల్ ఎక్కడ పోయింది

రాజు.. నేనే మంత్రి' అని మిడిసిపడ్డ వారు సంపద మూటగట్టుకు పోలేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల హామీ దస్త్రంపై సీఎం సంతకం చేశారని 2023 నాటి గవర్నర్ ప్రసంగంలో ఉంది. ఏళ్లు గడిచినా సీఎం సంకల్పం, చిత్తశుద్ధి ఏమైంది?తొలి క్యాబినెట్‌లోనే ఆరు హామీలకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. బహిరంగ వేదికపై సీఎం సంతకం చేసిన దస్త్రం ఏమైందన్నారు. సీఎం ఫైల్‌కే దిక్కు లేకపోతే కాంగ్రెస్ మాటలు ఎవరు నమ్ముతారని, మాయమైన దస్త్రం కోసం సిట్ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు.కాంగ్రెస్ నేతలు దిల్లీ వెళ్లి నిధులు తెస్తారనుకుంటే.. నిధులు ఇచ్చి వస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గాదులు, ఉషస్సులు వస్తున్నాయ్.. పోతున్నాయ్.. ప్రజల జీవితాల్లో వెలుగులేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వం డిజాస్టర్ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. ఎగ్గొట్టు, కూలగొట్టు, చెడగొట్టు.. ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎగనామాలు.. పంగనామాలు.. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల కోసం కోటి 25 లక్షల మంది చేసుకున్న ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయని కేటీఆర్ ప్రశ్నించారు. గ్యారంటీ కార్డులు బాకీ కార్డులుగా మారి వెక్కిరిస్తున్నాయని అన్నారు. ఇండియా క్రికెట్‌లో టీ20 వరల్డ్ కప్ గెలిచింది.. అదే 420 వరల్డ్ కప్ పెడితే కాంగ్రెస్ ఫస్ట్ వస్తుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చారాణా పని చేసి.. బారాణ చేసినట్లుగా చెప్పుకుంటుందని అన్నారు. నేనే రాజు.. నేనే మంత్రి అని మిడిసి పడితే మూటకట్టుకుని పోతారని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి సంతకం చేసిన ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీలో ముంచుతున్న ఇండ్లకు జీరో వాల్యూ కాదు.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక చేసిన తొలి సంతకానికి జీరో వాల్యూ అని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులకు, డిక్లరేషన్లకు ప్రజల్లో జీర వాల్యూ అని అన్నారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడితే కర్ణుడిని అని చెప్పుకంటున్నాడని.. ఆయన ఎన్నికల ముందు దానకర్ణ.. ఇప్పుడు కుంభకర్ణ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ల కోసం ఢిల్లీ నుంచి విమానాలు వేసుకుని వచ్చారని.. కానీ వాటిని అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ఇక తెలంగాణ ప్రజల సొమ్మును పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రచారం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నరేండ్లలో రెండున్నర లక్షలు అందుకున్న కుటుంబాన్ని చూపించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని అడిగారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైందని నిలదీశారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని మండిపడ్డారు. గ్యారంటీలు, హామీల అమలు విషయంలో ఎందుకింత నిర్లక్ష్యమని కేటీఆర్ ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వలేదని నిండు సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పలేదా అని అడిగారు. పదే పదే అబద్దాలు వల్లె వేస్తే లాభం ఎవరికి అని నిలదీశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పరనింద ఆత్మస్తుతి మానుకోవాలని హితవుపలికారు. మోసాల కాలంలో నిజాలు చెప్పడమే అతి పెద్ద విప్లవం కాదా అని వ్యాఖ్యానించారు. ఇకపోతే 2023లో ఐటీ ఉద్యోగుల సంఖ్య 9.46లక్షలు. తాజాగా గవర్నర్ ప్రసంగంలో ఆ సంఖ్య 9.39లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 7వేల ఉద్యోగాలు తగ్గాయనేది వాస్తవమా? కాదా?ఉద్యోగాలు ఎందుకు తగ్గాయి? బీఆర్ఎస్ హయాంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తక్కువగా వచ్చినా రాష్ట్రాన్ని దీటుగా నిలబెట్టాం. మనది కేంద్రంపై ఆధారపడే రాష్ట్రం కాదని కేటీఆర్ అన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మహిళా సంఘాలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు అసెంబ్లీలో భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. 'రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు జీవో చూపించండి. ఇక్కడే రాజీనామా చేసి నేను వెళ్లిపోతాను' అంటూ సవాల్ విసిరారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించవద్దంటూ డిప్యూటీ సీఎంకు సూచించారు. భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు అబద్ధమని.. రాష్ట్రంలోని మహిళలంతా చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామన్నది తప్పు మాట అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలని సినిమా చూపించిందే కాంగ్రెస్ అని.. సోనియా గాంధీని బలిదేవత అని తాము అనలేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్

మధ్య తేడా ప్రజలు గుర్తించారు. ప్రతి ఇంట్లోనూ ఇదే చర్చ జరుగుతోందన్నారు. మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. వైఎస్ జగన్ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు ఇంఛార్జి చుండూరు రవి, పార్లమెంటు ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. అవినీతి కోసం మాత్రమే వాళ్లు అధికారంలో ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు. మనం అధికారంలోకి వచ్చినప్పుడు అద్భుతమైన రాష్ట్రాన్ని ఇచ్చినట్లు బాబు బిల్డప్. వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేసి అప్పగించారు. కేవలంలో ఖజానాలో రూ.100కోట్లు మాత్రమే ఉంచారు. తర్వాత కోవిడ్ లాంటి కష్టాలు ఎదుర్కొన్నాం. ఆర్థికంగా ఒత్తిళ్ల మధ్య మన పరిపాలన సాగింది. ప్రజలకు ఇచ్చిన మాటను ఎప్పుడూ వదిలి పెట్టలేదు. దేశ చరిత్రలో జరగని విధంగా హామీలు అమలు చేశాం. ముందుగానే క్యాలెండర్ ఇచ్చి హామీలను అమలు చేశాం. బడ్జెట్‌లో క్యాలెండర్ పెట్టి పథకాలు అమలు చేశాం. పేదలను, మధ్యతరగతి ప్రజలను ఆదుకున్నాం. మన హయాంలో రూ.3.31లక్షల కోట్లు అప్పు చేస్తే రూ.2.7లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాలో వేశాం. రెండేళ్లకే చంద్రబాబు కమిటెడ్ అప్పులు.. గ్రాస్ అప్పులు రెండేళ్లకే రూ.3.30లక్షల కోట్లు దాటాయి. చంద్రబాబు హామీలు మోసాలుగా తేలిపాయా యని వైఎస్ జగన్ అన్నారు. 'మన పథకాలన్నీ చంద్రబాబు నాయుడు రద్దు చేశారు. ఈ డబ్బులన్నీ ఎవరి జేబులోకి వెళ్లిపోయాయి. జగన్ ఏం చేయగలిగాడు. బాబు ఎందుకు చేయలేక పోతున్నాడని చర్చిస్తున్నారు. అవినీతికి తావు లేకుండా మనం పథకాలు అమలు చేశాం. ఇప్పుడు దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇదే కొనసాగుతుందని దుయ్యబట్టారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు. అమరావతి పనుల్లో తీవ్రమైన అవినీతి. భూములను శెనక్కాయలకు, బెల్లానికి ఇచ్చేస్తున్నారు. ఏపీలో ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. డ్రగ్స్ తీసుకుంటూ టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పట్టుబడ్డారు. పార్లమెంటు చరిత్రలో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీ ఆయనే. ఇలాంటి వాటిపట్ల చంద్రబాబు వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. చంద్రబాబు ఒక పాలకుడిగా వ్యవహరించడం లేదు. మోసం చేశారని బాధితురాలు సీఎంకు ఫిర్యాదు చేస్తే కమిటీలు వేస్తామంటున్నారు. ఆదిమూలం మహిళపై లైంగిక దాడి చేస్తే పంచాయతీ చేశారు. కేజీబీవీ మహిళా ప్రిన్సిపల్‌పై వేధింపులకు పాల్పడ్డ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై నో యాక్షన్. మహిళలకు అశ్లీల వీడియో కాల్స్ చేసిన గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మీద నో యాక్షన్ అన్నారు. చివరకు మంత్రి సంధ్యారాణి పీఏ మీద నో యాక్షన్. ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ మీద కూడా నో యాక్షన్. వీడియో, ఫొటోలతో పట్టుబడ్డా నో యాక్షన్. ఆదినారాయణరెడ్డి కొడుకు డ్రగ్స్‌తో పట్టుబడితే నో యాక్షన్. తన కొడుకు స్విమ్మింగ్? పూల్స్? వద్ద తాగుతు, తూలుతూ అమ్మాయిలతో డ్యాన్స్ చేస్తే నో యాక్షన్ అన్నారు. తన బావమరిది మహిళలపై నీచంగా మాట్లాడితే నో యాక్షన్. చిన్నప్పుడు తాను ఇంతకంటే ఎక్కువే చేశానని బాబు అన్నారు. వీళ్లకు ప్రజలకు మంచి చేయాలన్న మైండ్ సెట్ లేదు. చంద్రబాబుకు ఇక మిగిలింది రెండేళ్లే. చివరి ఏడాది ఎలాగూ ఎన్నికలున్నాయి. మధ్యలో నా పాదయాత్ర కూడా ఉంటుంది. జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట. కార్యకర్తల ద్వారానే ప్రజలకు మరింత మంచి' అని అన్నారు. ఒంగోలు నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై కీలక సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నామని, వాటిలో భాగంగానే ఈ సమావేశం నిర్వహించామని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన ఒక్కరిది కాదని, వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ప్రేమించే ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నిర్మించిన పార్టీ అని జగన్ పేర్కొన్నారు. పార్టీ విలువలు, విశ్వసనీయత మీదే పుట్టిందని.. అదే పునాదులపై ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. గత 16 సంవత్సరాల్లో ప్రజల తరఫున అనేక పోరాటాలు చేశామని, గుండెధైర్యమే వైసీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్ జగన్ చెప్పారు. తమ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను తుచా తప్పకుండా అమలు చేశామని తెలిపారు. మేనిఫెస్టోను కచ్చితంగా పాటిస్తూ ముందుగానే క్యాలెండర్ ప్రకటించి పథకాలను అమలు చేసినట్టు గుర్తు చేశారు. ఆర్థిక ఒత్తిళ్లు, కోవిడ్ వంటి సంక్షోభాల మధ్య కూడా పేదలు, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచామన్నారు. వైసీపీ హయాంలో తీసుకున్న అప్పుల్లో పెద్ద భాగాన్ని నేరుగా ప్రజల ఖాతాల్లోకి పంపించామని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. సీఎంచంద్రబాబు హామీలను నిలబెట్టుకోలేకపోయారని వైఎస్ జగన్ ఆరోపించారు. రెండేళ్లలోనే భారీ అప్పులు చేసినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే విధంగా వాటిని వినియోగించలేదని విమర్శించారు. తమ ప్రభుత్వ పథకాలను రద్దు చేసి ప్రజలను నిరాశపరిచారని అన్నారు. అమరావతి అభివృద్ధి పనుల్లో అవినీతి జరుగుతోందని జగన్ ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదని, దోపిడీ పెరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారిందని విమర్శించారు. ఈ సందర్భంగా చుండూరు రవికి తన పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. కార్యకర్తలు అందరూ ఐక్యంగా పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రజలతో మరింత దగ్గరగా ఉండి, వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని జగన్ సూచించారు.

## రాష్ట్రం కోసం ఎన్నిసార్లయినా
# ఢిల్లీ వెళతాం

చులకన అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మహిళా సాధికారతపై కేటీఆర్ హేళనగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'మీరు పావలా వడ్డీ ఇవ్వలేదు.. మేము ఇస్తున్నాం. గోబెల్స్ ప్రచారంలో బీఆర్ఎస్‌ను మించిన వారు ఈ ప్రపంచంలోనే ఎవరూ లేరు. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకపోతే మీరు ఎక్కడ ఉండేవారు. ఈరోజు కాంగ్రెస్‌పై అడ్డగోలుగా మాట్లాడుతున్నారు' అంటూ కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగంలో ఎంవోయూ, పెట్టుబడులపై ఆయన వివరణ ఇచ్చారు. సిఎం పదేపదే ఢిల్లీకి వెళుతున్నారని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తిప్పికొట్టారు. కేంద్రంతో కొట్లాడి అయినా నిధులు తెచ్చి, రాష్ట్రాన్ని బాగు చేస్తామని అన్నారు. ప్రధాన మంత్రిని కలవడంలో తప్పేముందని అన్నారు. గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇస్తారని ఆశించామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని.. దిల్లీకి ఎన్నిసార్లయినా వెళ్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలుస్తున్నామన్నారు. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఎన్నోసార్లు దిల్లీకి చక్కర్లు కొట్టారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి కేటీఆర్ సలహాలు, సూచనలు ఇస్తారని అనుకున్నామని.. ఎవరో రాసిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారంటూ విమర్శించారు. ప్రధానమంత్రి దగ్గరకు కేటీఆర్ ఎన్నిసార్లు వెళ్లారో లెక్క తీయాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్నిసా÷-లంల్గ÷నా ఢిల్లీకి వెళతామని.. ప్రధానిని మంత్రులను కలుస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి బీఆర్ఎస్‌లా తాము ఢిల్లీకి వెళ్లడం లేదని అన్నారు. కేటీఆర్ సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో, మున్సిపల్ ఎన్నికల్లో ఎ÷-లాప్ అయింది బీఆర్ఎస్ అంటూ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

బహిరంగ ప్రకటన

డాక్యుమెంట్ పోయినది

తేదీ 17 /03/2026

సాధారణ ప్రజానికానికి ఇందుములముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ బేస్త వీరేశ్ తండ్రి ఉరుకుందప్ప, నివాసం ఇంటి.నెంబర్. 2-23, సిందనూర్ గ్రామం, అయిజ మండలం, జోగులాంబ గద్వాల జిల్లా అను వారు
1. అయిజ శివారులో గల సర్వే నెంబర్ 3/జీ, ప్లాట్ నెంబర్ 05, రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్.12385/2017 కొనుగోలు చేసి వున్నారు. దీనికి సంభందించిన లింక్ డాక్యుమెంట్లు 1046/2005, 1721/2014, 1722/2014, 5596/2013.
లింక్ డాక్యుమెంట్లు అయిజ బస్టాండ్ నందు వ్యక్తిగత పనుల మీద పోయినప్పుడు పోగొట్టుకపోయినవి. ఒకవేళ సదరు రిజిస్టర్ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినచో ఈ ప్రచురణ తేదీ నుండి 7 రోజులలో ఈ దిగువ సంతకదారుణ్ణి సంప్రదించగలరు.

సం/-దేవ సహాయం, బి.ఏ., ఎల్.ఎల్.బి.
జమ్మిచేడు గ్రామం, గద్వాల జిల్లా. 95053 4164

# సంపాదకీయం

## సమాజానికి చీడలా..డ్రగ్స్ మహమ్మారి !

ఉడ్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచేయాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత శనివారం రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఢిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చానని బెంగళూరుకు చెందిన కౌశిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని శనివారం జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు. తెలంగాణ లో గతంలో సినీ రంగాన్ని కూడా మాదకద్రవ్యాల కేసు ఓ కుదుపు కుదిపింది. కానీ ఆ కేసు ఆచూకీ లేకుండా పోయింది. వీటిని ఇలాగే వదిలేస్తే రేపు సమాజానికి సవాల్‌గా మారుతుందని గుర్తించాలి. ఉడ్తా పంజాబ్ కాదు..ఉడ్తా తెలుగు రాష్ట్రాలుగా మారినా ఆశచర్యం లేదు. గంజాయి, డ్రగ్స్‌పై రాజకీయ కేసులే కాకుండా మామూలుగా కూడా ఎక్కడా ఎవరు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజం చెడిపోక ముందే మేల్కోవాలి.

## మైలార్ దేవరంపల్లిలో సిసి రోడ్లు నిర్మాణం

**- ఎంపి ల్యాండ్ నిధులతో సిసి రోడ్లు నిర్మాణం**
**- ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్లు యుజిడి నిర్మాణం**
**- శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారం**
**- వికారాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవ**
**- గ్రామ సర్పంచ్ కొమ్మని అనంతయ్య, ఉపసర్పంచ్ మండిపోతోంది వసంత బాస్ లింగం**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 17 ( విజన్ ఆంధ్ర ) : గ్రామ అంతర్గత రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని మైలార్ దేవరంపల్లి గ్రామ సర్పంచ్ కొమ్మని అనంతయ్య ఉపసర్పంచ్ మడపతి వసంత బసవలింగం సంయుక్తంగా తెలిపారు. గ్రామ అభివృద్ధికి 40 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తున్నామని వారు స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోగల మైలార్ దేవరంపల్లి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ ల్యాడ్ 20 లక్షల నిధులతో సిసి రోడ్లు నిర్మాణం పూర్తయిందని అన్నారు. 20 ఎన్ఆర్ఈజీఎస్ సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. 20 లక్షల ఎంపీ ల్యాడ్ నిధులతో జిపి నుండి హనుమాన్ మందిర్ వరకు సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేశామని వారు స్పష్టం చేశారు. 15 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్లు 5 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నామని వారు చెప్పారు. అనంత పద్మనాభ స్వామి దేవాలయం నుండి ఎడ్ల లక్ష్మారెడ్డి కొటం వరకు సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేయనున్నట్లు వారు వెల్లడించారు. కొమ్మని సుగుణమ్మ ఇంటి నుండి ఉప్పరి మల్లయ్య ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు వారు అన్నారు. ఎనిమిదవ వార్డు ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కొనసాగనున్నదని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి రూపాలకు దరఖాస్తులు చేసుకోండి - జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 17 (విజన్ ఆంధ్ర): స్వయం ఉపాధి రూపాలకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని షెడ్యూల్డు కులాల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాది అవకాశాలు తద్వారా ఆర్ధిక పురోగతి పెంపొందిదాలనే లక్ష్యంతో షెడ్యూల్డు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్, మహబూబ్ నగర్ జిల్లా ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26" క్రింద రూ లక్ష రూపాయల వరకు ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు (90% సబ్సిడి), రూ. 3.00 లక్షల విలువ గల త్రిచక్ర ఎలక్ట్రికల్ ఆటో (ప్యాసింజర్/ గూడ్స్ వాహనాలు (70% సబ్సిడీ) మరియు రూ. 3.00 నుండి రూ. 7.00 లక్షల (రూ. 5.00 లక్షల వరకు 60% సబ్సిడీ) విలువ గల సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ మరియు వ్యవసాయ అనుబంధ భాగాల యూనిట్లను రూణాల క్రింద ప్రకటించారు. వయస్సు 21-50 సం,,లు కల అభ్యర్థులు ఉపాధి హామీ పథకాలకు మరియు 21-60 సం,,లు కల అభ్యర్థులు భూసంబంధ, వ్యవసాయ/ సోలార్ పరికరాల పథకాలకు దరఖాస్తు చేసుకొనగలరు. అభ్యర్థి సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1.50 లక్షలు మరియు పట్టణ/ మున్సిపాలిటీ ప్రాంతాల వారికి రూ. 2.00 లక్షలు మించి ఉండరాదు. మీ-సేవ నుండి పొందిన కులం ,ఒక సంవత్సరం లోపు ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డ్ , ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ (ఖీూజ ఝుతీస), డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన దారిద్ర రేఖకు దిగువన (ధీూ) కల అభ్యర్ధులు మాత్రమే దరఖాస్తు చేసుకొనగలరు. అర్హత ఆసక్తికల షెడ్యూల్డు కులాల అభ్యర్థులు TGOBMMS bþsÁ https://tgobmmsnew.cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును. ఈ నమోదు ప్రక్రియ తేది. 17.03.2026 నుండి 24.03.2026 వరకు అందుబాటులో ఉంటుంది. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ఎస్.సి.కార్పొరేషన్ కార్యాలయం, మహబూబ్ నగర్ జిల్లా, రూమ్ నెం. 105, మొదటి అంతస్తు, సమీకృత జిల్లా ఆఫీసుల కార్యాలయము, కలెక్టరేటు (IDOC) సంప్రదిం చగలరు. ఇతర వివరములకు 9849905996 సంప్రదించాలని తెలిపారు.

## వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో క్షయ వ్యాధి అవగాహన సదస్సు



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 17 ( విజన్ ఆంధ్ర ): క్షయ వ్యాధి ని నిర్మూలించడం మన అందరి బాధ్యత అని అందుకు ప్రతి ఒక్కరు టీబీ ని అంతం చేయడం లో భాగస్వాములు కావాలని జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా.హిమబిందు అన్నారు.టీబీ ముక్త భారత్ అభియాన్ లో భాగం గా మార్చి 24 ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా" ఏ. .అప్పయ్య ఆదేశానుసారం ఈ రోజు మంగళవారం వాగ్దేవి ఫార్మసీ కళాశాల హనుమకొండ లో క్షయ వ్యాధి అవగాహన సదస్సు క్షయ నియంత్రణ అధికారిని డాక్టర్ హిమబింధు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ , క్షయ వ్యాధి వచ్చినపుడు రెండు వారాలకు మించి దగ్గు, రాత్రిపూట జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం తేమడ లో రక్తం పడడం లాంటి లక్షణాలను బట్టి క్షయ వ్యాధిగా గుర్తించి మీ దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో తెమడ పరీక్ష ద్వారా క్షయ వ్యాధిని నిర్ధారించుకోవచ్చు అని డాక్టర్ సూచించిన మందులను క్రమం తప్పకుండా పూర్తి కాలపరిమితి కోర్సు వాడాలని మధ్యలో ఆపినట్లైతే వ్యాధి ముదిరి ప్రాణాంతక టీబి గా మారి ప్రాణం కూడా కోల్పోవచ్చని , ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ దగ్గు వచ్చినపుడు చేతి రుమాలు వాడడం మాస్క్ ధరించడం వల్ల ఒకరి నుండి మరొకరికి రాకుండా జాగ్రత్త పడవచ్చని , టీబీ పేషెంట్ కి మందులు ఉచితంగా ప్రభుత్వం ఇస్తుందని, పేషెంట్ కు నెలకు నిక్షయ్ పోషణ్ అభియాన్ ద్వారా 1000 రూపాయలు ,ఆరు నెలల పాటు వారి పోషకాహారం కోసం నేరుగా వారి ఖాతా లో జమచేస్తుందని తెలపడం జరిగినది . దాతల ద్వారా అందించిన "పోషణ్ కిట్ "ను కూడా వారికి అందించడం జరుగుతున్నది అన్నారు. విద్యార్థులుతమ గ్రామాల్లో, అలాగే ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు చేపట్టినప్పుడు టీబీ గురించి నమాజంలో అవగాహన కలిగించడంలో పాలుపంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వాగ్దేవి ఫార్మసీ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. కె. శ్రీనివాస్ రెడ్డి ఫార్మసీ హెడ్ ఎన్ఎస్ఎస్ అధికారి డా. సిహెచ్ . మహేశ్ , జిల్లా క్షయ వ్యాధి టీబి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు వి సుష్మా,పి కిరణ్ కుమార్ మరియు డి నగేష్ ,సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ టీ విజయ్ , హెల్త్ విజిటర్స్ అంజమ్మ,సునీత పాల్గొనడం జరిగింది.

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి వాల్ పోస్టర్లు విడుదల




నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 17 : జిల్లా కేంద్రంలో సిపిఐ లక్ష్మణాచారి భవనంలో ఏర్పాటుచేసిన అఖిలభారత యువజన ఉత్సవాల వాల్పోస్టర్లను సిపిఐ జిల్లా కార్యదర్శి అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు దేశమునే అంజి ఆధ్వర్యంలో వాల్పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫైర్ మాట్లాడు తూ భగత్ సింగ్ రాజ్ గురు సుద్దేవ్ 95వ వర్ధంతిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా యువజన ఉత్సవాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తరానికి మరువని మహనీయులు భగత్ సింగ్ రాజ్ గురు సుద్దేవ్ భారత స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా వెన్ను చూపని మహనీయులు పోరాట పటిమ కలిగిన వీరులు దేశ సంరక్షణ కోసం ప్రాణాలు వదిలిన అమరులు భగత్ సింగ్ రాజ్ గురు సుబ్దేవ్ వీరి అడుగుజాడల్లో ఆశయాలతో యువత ముందు కొనసాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వాడల బాల పిరు ఆఫీస్ బేరర్స్ విష్ణు సిపిఐ నాయకులు లక్ష్మీపతి గోపి చారి కృష్ణాజి రవీందర్ వెంకటయ్య దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధిలో పాత్రికేయుల భాగస్వామ్యం ఎంతో కీలకం

### ఎస్ సిటీ చైర్మన్ సాయిని ప్రసాద్ నేత



జన్నారం, మార్చ్ 17 (విజన్ ఆంధ్ర) : మండల అభివృద్ధిలో పాత్రికేయుల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఎస్ సిటీ చైర్మన్, నేతకని మహార్ వి ద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టిఆర్ ఎస్ యు వనేత సాయిని ప్రసాద్ నేత అన్నారు. మంగళవా రం రోజున జన్నారం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గా నికి సాయిని ప్రసాద్ నేత ఆధ్వర్యంలో అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా ఇటీవల ఎన్నికైన ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు గాజుల లింగన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి జాడి వెంక టయ్య లతోపాటు కార్యవర్గ సభ్యులను ప్రసాద్ నేత సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంత రం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ గా భావించే పాత్రికేయరంగం ప్రజా స మస్యల పరిష్కారంలో ముఖ్య భూమిక పోస్తుంద ని ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిల పత్రికలు పనిచేస్తాయని అన్నారు. పాత్రికేయుల హక్కుల సాధనకై వారి సంక్షేమం కోసం నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చెట్ పెల్లి సత్యం, ఓల్లాల నర్సాగౌడ్, జూనుగురు మల్లయ్య, సింగం రమేష్ , దుర్గం వినోద్ , సాయిని రాము తదితరులు పాల్గొన్నారు


## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం




సత్తుపల్లి, మార్చి17,(విజన్ ఆంధ్ర): వేంసూరు మండల భీమవరం ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి చలంచర్ల వెంకటేశ్వరరావు గ్రామ సర్పంచ్ వంట్ల రమేష్ కందుకూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బొంతు శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అనేక సౌకర్యాలతో పాటు నాణ్యమైన ఉచిత విద్యను అందించడం జరుగుతుందని కావున విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామంలోని బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ వంట్ల రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించుటకు తమ వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా రక్షిత మంచినీటి సదుపాయాన్ని పాఠశాలలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లింగమొల్ల జయప్రద మాట్లాడుతూ విద్యార్థులు చదువులలో మరింతగా రాణించేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న వంట్ల రాంబాబు మాట్లాడుతూ ప్రతి వార్డ్ నుండి నలుగురు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా గ్రామస్తులమైన మేము బాధ్యత తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చీకటి చైతన్య కందుకూరు కాంప్లెక్స్ సెక్రెటరీ ఎన్ సోమేశ్వరరావు మండల నోడల్ అధికారి ఉప్పల సత్యనారాయణ ఉప సర్పంచ్ కొండపల్లి రాంబాబు వార్డ్ మెంబర్ పర్సా లిల్లీ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

## శిశుగృహ పిల్లలకు సమర్థవంతంగా సేవలందించాలి

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 17 (విజన్ ఆంధ్ర) మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలో నిర్వహిస్తున్న శిశుగృహ (ప్రత్యేక దత్తత విభాగం), జిల్లా బాలల సంరక్షణ సేవలు కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ శ్రీ చాహత్ బాజ్ పాయి సందర్శించారు. ఈ సందర్భంగా శిశుగృహంలోని సదుపాయాలు, బాలల సంరక్షణ, పోషణ, ఆరోగ్య పరిస్థితులు, భద్రతా చర్యలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. అక్కడ ఉన్న చిన్నారులతో మమేకమై వారి ఆరోగ్యం, ఆహారం, సంరక్షణ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. శిశుగృహంలో పిల్లలకు శుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు, వారి శారీరక మానసిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రత్యేక దత్తత ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించబడేలా చూడాలని ఆదేశించారు. అలాగే జిల్లా బాలల సంరక్షణ సేవల ద్వారా అవసరమైన సహాయం ప్రతి బాలుడికి అందేలా కృషి చేయాలని, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు, కాగా కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ నిబంధనలకు అనుగుణంగా సిద్ధిపేట జిల్లా ఇందిరమ్మ కాలానికి చెందిన అర్హులైన దంపతులు జూపల్లి రాజు లక్ష్మీ దంపతులకు మూడు నెలల మగ శిశువును చట్టబద్ధమైన దత్తత కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం విశ్వజ, ఇంచార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, శిశు గృహ ఇంచార్జి మేనేజర్ మాధవి, సోషల్ వర్కర్ సంగి చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య గ్యాస్ ఏజెన్సీపై ఆకస్మిక తనిఖీ

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అదనపు కలెక్టర్ వేణుగోపాల్



కొత్తగూడెం బ్యూరో మార్చి 18(విజన్ ఆంధ్ర)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ సుజాతనగర్‌లోని సూర్య గ్యాస్ ఏజెన్సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు, స్టాక్ రికార్డులు, బుకింగ్-పంపిణీ విధానాన్ని పరిశీలించారు. వినియోగదారులకు సీనియారిటీ ప్రకారం పారదర్శకంగా సిలిండర్లు అందించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సకాలంలో గ్యాస్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

# పేరువంచ లో సీ సీ రోడ్ల నిర్మాణం

కల్లూరు,మార్చి 13(విజన్ ఆంధ్ర) పేరువంచ గ్రామంలోయం.యన్.ఆర్.ఈ.జి.యస్ లో పథకం కింద మంజూరు అయినటువంటి 22లక్షలు రూపాయల తో గ్రామం లో సీసీ రోడ్లు నిర్మాణాలు ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ కిసర నిర్మల మోహన్ రెడ్డితెలిపారు.గ్రామం లో యం.యన్.ఆర్.ఈ.జి యస్ నిధులతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి హై స్కూల్ వరకు రూ 5 లక్షలు,డబల్ బెడ్ రూమ్ రోడ్డు కు 5 లక్షల రూపాయల తో సీసీ రోడ్లు పోయాడన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూగతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా దగ్గరుండి ఈ పనులను వేగవంతం చేస్తున్నారు, ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కి , మంత్రుల కు, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు,అలాగె వారి సహాయ సహకారంతో ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దుతామని నిర్మల మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కందాల రాజు,ఉప సర్పంచ్ పరిమి కృష్ణ వేణి, బడుగు వెంకటేశ్వర్లు, పరిమి భరత్, కోట ఉపేంద్ర,మంచాల శిరోమణి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మంలో జర్నలిస్టులరిలే నిరాహార దీక్షలు

## మద్దతు తెలిపిన తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం



ఖమ్మం మార్చి 17( విజన్ ఆంధ్ర) ఖమ్మం జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఖమ్మం జిల్లా మీడియా కన్వీనర్ మంద వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై ఖమ్మం ప్రెస్ క్లబ్లో మంగళవారం రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మంద వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న జర్నలిస్టుల రిలే నిరాహారదీక్షలకు రాష్ట్ర కమిటీ మరియు ఖమ్మం జిల్లా కమిటీ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించబడిన 23.02 ఎకరాల భూమిని సొసైటీలో సభ్యత్వం కలిగిన 320 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటుపడే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల చేత లబ్ధి చేకూరే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జర్నలిస్టులకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.

# కృత్రిమ గర్భధారణతో నాణ్యమైన పశు సంతతిని పొందవచ్చు



జన్నారం, మార్చ్ 17 (విజన్ ఆంధ్ర) : పశువులలో కృత్రిమ గర్భధారణతో నాణ్యమైన మేలు జాతి పశు సంతతిని పొందవచ్చని సర్పంచ్, గుగ్లావత్ సంగీత రవి నాయక్ అన్నారు. మంగళవారం రోజు న జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామపం చాయతీ కార్యాలయ ఆవరణలో ఉచిత పశుగర్భ కోశ నివారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా పశు వైద్యులు గ్రామంలో ఉన్న పశువులకు గేదెలకు, కాలికుంట నివారణ టీకాలు చూడి అ య్యే పశువులకు ఇంజక్షన్లు వేసి మందులు గోలీ లను అందించారు. వేసవిలో పశువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వేసవి నుంచి పశువులను రక్షిం చుకోవడానికి నీడలో కట్టివేసి సమయాలకూలం గా వాటికి నీటిని అందించాలని సూచించారు. అనంతరం సర్పంచ్ గుగ్లవత్ సంగీత రవినాయక్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలలో పశు య జమనులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేముల నా గేష్, గోపాలమిత్ర జిల్లా సూపర్వైజర్ ఆకుతోట రవి, గోపాలమిత్ర రాజన్న సాగర్, తాళ్లపల్లి రాజన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

జయశంకర్ భూపాలపల్లి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం రుద్రారం గ్రామంలో అలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ చంద్రగిరి సంపత్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలన్నారు.

# పన్నుల వసూల్లో ఫుల్... పారిశుద్ధ్యంలో నిల్




**బోడుప్పల్ సర్కిల్‌లో పన్నుల వసూళ్లలో ముందుంటున్న నగర పాలక సంస్థ, పారిశుద్ధ్య నిర్వహణలో మాత్రం పూర్తిగా విఫలమవుతోంది. ప్రజల నుంచి కోట్ల రూపాయల టాక్స్ వసూలు చేస్తున్నప్పటికీ కాలనీల్లో చెత్త గుట్టలు పేరుకుపోతున్నాయి. సకాలంలో చెత్త తరలింపు లేక దుర్వాసన, దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పన్నులు మాత్రం కచ్చితంగా వసూలు చేస్తున్న అధికారులు పారిశుద్ధ్యంపై ఎందుకు నిర్లక్ష్యం చూపుతున్నారనే ప్రశ్నలు స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్నాయి.**

**చెత్త శుద్ధిలేక... గుట్టలుగా వ్యర్థాలు...!**
**తరలించని చెత్తడ పెరుగుతున్న సమస్య....**
**బోడుప్పల్ సర్కిల్ ప్రజలకు తప్పని ఇక్కట్లు**
**డంపింగ్ యార్డు నిర్వహణపై విమర్శల వెల్లువ**

బోడుప్పల్,మార్చి17(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అనేక కాలనీల నుంచి ప్రతిరోజూ పెద్ద మొత్తంలో చెత్త సేకరించబడుతోంది. ఈ వ్యర్థాలను తాత్కాలికంగా నిల్వ చేసే డంపింగ్ ప్రదేశానికి తరలించిన తర్వాత వెంటనే జవహర్ నగర్ ప్రాసెసింగ్ యార్డులకు పంపించాల్సి ఉంటుంది. అయితే ఈ ప్రక్రియలో జాప్యం జరుగుతుండటంతో చెత్త అక్కడే పేరుకుపోతూ గుట్టలుగా మారుతోంది.

డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోతున్న చెత్త కారణంగా దుర్వాసన తీవ్రంగా వ్యాపిస్తోంది. ఈగలు, దోమలు విపరీతంగా పెరిగి సమీప కాలనీలు సాయినగర్,ఆర్ఎన్ఎస్ కాలనీ,దేవేందర్ నగర్,రాజీవ్ నగర్,అంబేద్కర్ నగర్ కాలనీలలో నివసించే ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చెత్త రవాణా సమయంలో కూడా వాహనాల నుంచి వ్యర్థాలు రోడ్డుపై పడిపోతుండటంతో రోడ్లు మురికిగా మారుతున్నాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పారిశుద్ధ్య నిర్వహణపై పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ప్రజల నుంచి ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రాథమిక సేవలైన పారిశుద్ధ్యంపై సరైన శ్రద్ధ చూపడం లేదని కాలనీవాసులు విమర్శిస్తున్నారు. డంపింగ్ యార్డ్‌లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి చెత్త నిర్వహణ వ్యవస్థను క్రమబద్ధంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.




**ముఖ్యమంత్రి రాక పేరుతో ఫీర్జాదిగూడ డంపింగ్ యార్డ్ కు మోక్షం..**

99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి బోడుప్పల్ సర్కిల్ ఫీర్జాదిగూడ డంపింగ్ యార్డ్‌ను సందర్శిస్తారనే సమాచారం రావడంతో పరిస్థితి ఒక్కసారిగా మారింది. అధికారులు హడావుడిగా రాత్రింబగళ్లు పని చేసి చెత్తను పూర్తిగా తరలించారు.ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్య ఒక్క సందర్శన వార్తతోనే పరిష్కారం కావడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. "ముఖ్యమంత్రి ఎక్కడికి వస్తే అక్కడే శుభ్రతడ బోడుప్పల్ కు వస్తే మాకు చెత్త నుండి మోక్షం లబిస్తుందని స్థానికులు అంటున్నారు.

**పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేదు: దయ్యాల అలివేలు,గృహిణి**



డంపింగ్ ప్రదేశం దగ్గరగా ఉండటంతో మా ఇళ్లలో ఈగలు, దోమలు విపరీతంగా పెరిగాయి. చెత్త పేరుకుపోవడం వల్ల రాత్రిళ్లు బయటికి రావడం కూడా కష్టంగా మారింది. పారిశుద్ధ్య నిర్వహణను సక్రమంగా చేయాలి

**దుర్వాసనతో ప్రజలకు అనారోగ్యం: అబ్రహం లింకన్,స్థానిక నివాసి**


కాలనీల నుంచి తీసుకొచ్చే చెత్తను రోజులు తరబడి ఇక్కడే పడేస్తున్నారు. చెత్త గుట్టల వల్ల దుర్వాసన ఎక్కువగా వస్తోంది. చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారు. చెత్తను ప్రతిరోజూ తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

**గుత్తేదారుడిని మార్పుతో తరలింపు అలస్యం: జాహ్నవి, పారిశుద్ధ్య విభాగం పర్యవేక్షణాధికారిణి,**



చెత్త తరలింపునకు ఇదివరకు కొనసాగిన గుత్తేదారు డిని మార్చి కొత్త వ్యక్తికి అప్పగించాం.దీనితో కొంత ఆలస్యం అయింది.కొన్ని రోజులలో వ్యర్థాలను పూర్తిగా ప్లాంటుకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నాం. దాని ద్వారా చెత్త త్వరి తగతిన యార్డు నుంచి తరలిపోయే అవకాశం ఉంది.

# ఎనర్జీ సేవింగ్ అవేర్‌నెస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిట్ వరంగల్



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 17( విజన్ ఆంధ్ర)నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ వరంగల్ లో ఉద్యోగుల కోసం "ఎనర్జీ సేవింగ్ అవేర్‌నెస్ & ట్రైనింగ్ ప్రోగ్రామ్" 2026 మార్చి 17న ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ ( సి ఆర్ ఐ ఎఫ్ ) మరియు ఎనర్జీ ఆడిట్ కమిటీ ˙ ఎన్ఐటి వరంగల్ ( సిఏసి ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఇది మార్చి 17 నుండి 26 వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో బోధన మరియు బోధనేతర సిబ్బంది కలిపి మొత్తం 648 మంది ఉద్యోగులు వివిధ బ్యాచ్‌ల ద్వారా పాల్గొంటున్నారు. విద్యుత్ వినియోగంలో సమర్థత, శక్తి సంరక్షణపై అవగాహన పెంపు, మరియు క్యాంపస్‌లో విద్యుత్ వృథాను తగ్గించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యాలు. తదుపరి దశలో విద్యార్థులు మరియు పరిశోధకులకు కూడా ఈ అవగాహన కార్యక్రమాన్ని విస్తరించాలని సంస్థ ప్రణాళిక రూపొందించింది. ప్రొఫెసర్. బీద్యదర్ సుబుది మాట్లాడుతూ, విద్యాసంస్థలు శక్తి సంరక్షణలో ముందుండాలని, సమర్థవంతమైన మౌలిక వసతులు మరియు బాధ్యతాయుత వినియోగం ద్వారా ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. విద్యార్థులు మరియు సిబ్బంది స్థిరమైన అలవాట్లు అలవరచుకుని, అవగాహన పెంపొందించి, పాఠ్యాంశాలలో కూడా శక్తి సంరక్షణను భాగం చేయాలని ఆయన సూచించారు.ప్రొఫ్. ఏ. వీరేశ్ బాబు, హెడ్ సి ఆర్ ఐ ఎఫ్ , శక్తి నిర్వహణను బలోపేతం చేయడంలో ఇటువంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రొఫ్. బి. ఎల్. నరసింహరాజు, పి ఐ సి ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్, క్యాంపస్‌లో వ్యవస్థీకృత ఎనర్జీ మానిటరింగ్‌పై ఎనర్జీ ఆడిట్ కమిటీ చేపట్టిన చర్యలను వివరించారు. శ్రీ డి. రవికుమార్, టెక్నికల్ ఆఫీసర్ మరియు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, కార్యక్రమం లక్ష్యాలు మరియు అవగాహనపై సమగ్ర వివరణ ఇచ్చారు. శ్రీ డి. రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ సైంటిఫిక్ ఆఫీసర్, రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని ప్రాయోగిక శక్తి సంరక్షణ విధానాలపై సాంకేతిక సెషన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా నిట్ వరంగల్ శక్తి సంరక్షణ, పర్యావరణ బాధ్యత, మరియు సస్టైనబుల్ క్యాంపస్ అభివృద్ధిపై తన కట్టుబాటును మరింత బలపరుస్తోంది

# కాబూల్ ఆస్పత్రిపై దాడి పిరికిపంద చర్య

**అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి**
**పాక్ తీరును తీవ్రంగా తప్పుపట్టిన భారత్**


న్యూఢిల్లీ,మార్చి17: అఫ్గానిస్థాన్‌లోని కాబుల్ ఆసుపత్రిపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద, అమానుష చర్య అంటూ మండిపడింది. రంజాన్ వేళ ఇలాంటి దాడులకు పాల్పడటం దారుణమని విచారం వ్యక్తంచేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రకటనను విడుదల చేసింది. పాక్ ది అత్యంత పిరికిపంద, అమానవీయ చర్య. ఈ దారుణమైన మారణహోమాన్ని ఒక సైనిక ఆపరేషన్‌గా కప్పిపుచ్చుకునేందుకు పాకిస్థాన్ ప్రయత్నిస్తోంది. ఇది అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దాడి. ఈ హేయమైన, నిర్లక్ష్యపూరిత చర్య ప్రాంతీయ శాంతి భద్రతలకు ప్రత్యక్ష ముప్పు. సరిహద్దుల ఆవల ఇలాంటి తీవ్రమైన హింసాత్మక చర్యలతో.. తమ అంతర్గత వైఫల్యాలను పాక్ ఇతరులపై నెట్టాలని చూస్తోంది. పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడికి పాల్పడటం మరింత దారుణం. ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా చేయాలి. పాకిస్థాన్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దాడులను తక్షణమే అడ్డుకోవాలని భారత విదేశాంగ శాఖ తమ ప్రకటనలో పేర్కొంది. అఎ÷-గానిస్థాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతకు భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని విదేశాంగ శాఖ తెలిపింది. ఈ విపత్కర సమంలో ఆ దేశ ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చింది. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. మాదక ద్రవ్యాలకు బానిసైన వారికి చికిత్స అందిస్తున్న కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై సోమవారం రాత్రి పాక్ వైమానిక దాడులు చేపట్టింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 400 మంది మరణించినట్లు అఫ్గానిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. దాడి కారణంగా భవనం పూర్తిగా ధ్వంసమైంది

# సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కూకలకుంట రవి



సత్తుపల్లి మార్చి 17 (విజన్ ఆంధ్ర) బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది కూకలకుంట రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనరల్ సెక్రటరీగా సాధు కృష్ణయ్య, జాయింట్ సెక్రటరీగా వంకదారు రామకృష్ణ, కోశాధికారిగా కొప్పుల కేశవరెడ్డి, లైబ్రరీ సెక్రటరీగా నల్లగట్ల విజయకుమార్, స్పోర్ట్స్ గేమ్స్ జేవీ.నరేంద్ర, మహిళా ప్రతినిధిగా ఎస్కే.జీనత్ హస్సీనా, ఈసీ మెంబర్లుగా గుంట్రు శ్రీనివాసరావు, మోదుగు నరేష్ లను ఎన్నుకున్నారు. ఈనెల 26న బార్ అసోసియేషన్ ఎన్నికలు జరపమని తెలంగాణ బార్ అసోసియేషన్ ఎన్నికలషెడ్యూల్ విడుదల చేసింది. సత్తుపల్లిలో ఈనెల 9నుంచి 11వరకు నామినేషన్ ప్రక్రియ సాగగా 16న నామినేషన్లు ఉపసంహరణ కావడంతో నూతన కార్యవర్గం ఏకగ్రీవమైంది. ఎన్నికల అధికారిగా ఎస్ లక్ష్మణరావు వ్యవహరించారు. కాగా ఉపాధ్యక్షుడి ఎన్నిక ఈనెల 26న జరుగనుంది. ఏప్రిల్ 1నుంచి ఏడాది వరకు ఈ నూతన కార్యవర్గం కొనసాగనుంది.

# బిజెపి జోనల్ ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా గుగులోతు హుస్సేన్ నాయక్



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 17 (విజన్ ఆంధ్ర)భారతీయ జనతా పార్టీ గోపాలపురం జోనల్ ఎస్టి మోర్చా అధ్యక్షుడిగా హనుమకొండ 56వ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీకి చెందిన గుగులోత్ హుస్సేన్ నాయక్ నియమితులయ్యారు. బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ ఆదేశం మేరకు బిజెపి గోపాలపురం జోనల్ అధ్యక్షుడు బండి హరీష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పప్పుల రమేష్ మంగళవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యాలయ కార్యదర్శి అలుగునూరి కృష్ణంరాజు, బిజెపి గోపాల్పూర్ జోనల్ కార్యదర్శి బొద్దిరెడ్డి సురేందర్ రెడ్డి, జోనల్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బత్తుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సతీష్, జిల్లా నాయకులు ఆరే రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల శామ్యూల్ పై చర్యలు తీసుకోవాలి

## బ్రహ్మణ సంక్షేమ సమైఖ్య చేవెళ్ల శాఖ డిమాండ్

రంగారెడ్డి : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ పై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని బ్రహ్మణ సేవా సంఘం, సంక్షేమ సమైఖ్య చేవెళ్ల శాఖ అధ్యక్షులు వెంకటకృష్ణ డిమాండ్ చేశారు. బ్రహ్మణ సమాజంపై ఆయన అనుచిత వ్యాఖ్యాలను నిరసిస్తూ బ్రహ్మణ సేవా సంఘం, సంక్షేమ చేవెళ్ల శాఖ అద్వర్యంలో చేవెళ్ల పోలిస్ స్టేషన్ లో సీఐ భూపాల్ శ్రీధర్ కు పిర్యాదు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎమ్మెల్యే మాటలు బ్రహ్మణ సమాజాన్ని కించపరిచేలా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుదర్శనరావు, కోశాధికారి సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి సృజన్ కుమార్, బ్రహ్మణ సేవా సంఘం నాయకులు కిట్టు, శ్రీను ముకుంద రావు, అనంత కిషన్, కిషన్ రావు పంతుళ్లు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ ప్రభుత్వం**
**తెలంగాణ లిమిటెడ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ**
**ఆపరేషన్ విభాగం: నారాయణపేట**
**టెండర్ నోటీసు నెం. 04/2025-2026**

నారాయణపేటలోని ఆపరేషన్ డివిజన్లో వివిధ విద్యుత్ పనులను చేపట్టేందుకు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. జారీ చేయడానికి చివరి తేదీ: 28-03-2026, మధ్యాహ్నం 13.00 గంటల వరకు. సమర్పణకు చివరి తేదీ: 28-03-2026, మధ్యాహ్నం 2 గంటల వరకు. సమస్త సమాచారాన్ని www.tgsouthern power.com వెబ్సైట్ నుండి పొందవచ్చు.
మెయిల్: deepopnarayanpet@gmail.com
& ఫోన్ నెం.: 8712470299,

సంతకం/ బి.ఎల్. నరసింహ రావు
డివిజనల్ ఇంజనీర్ ఎలక్ట్రికల్,
ఆపరేషన్: నారాయణపేట

DIPR RO NO.17122-PP/CL/ADVT/1/2025-26 DATE 17-03-2026

## ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



జన్నారం, మార్చ్ (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం అయ్యిందని భారతీయ జన తా పార్టీ జన్నారం మండల అధ్యక్షులు మధుసూ దన్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హా మీలను వెంటనే అమలు చేయాలని మంగళవారం రోజున బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసీల్దార్ రామ్మోహన్ కు వినతిపత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మధుసూదన్ రావు మాట్లాడుతూ ఎన్నికల సమ యంలో ప్రజలకు ఆరు గ్యారంటీలు అందిస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా పేద ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని మండిపడ్డారు. ముఖ్యంగా రైతు భరోసా, మహాల క్ష్మి పథకం కింద మహిళలకు ఆర్థిక సాయం, నిరు ద్యోగ భృతి వంటి కీలకమైన వాగ్దానాలు కేవలం కా గితాలకే పరిమితమయ్యాయని ఆయన ఆరోపిం చారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన లబ్ధి దారులందరికీ ఆరు గ్యారెంటీలను అందించాలని లేని పక్షంలో ప్రజల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ మండల,జిల్లా నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిగా వినియోగించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 17 (విజన్ ఆంధ్ర)కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల్లో ఎలాంటి రాజీ లేకుండా కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని కెజిబివి పాఠశాలలలో మౌలిక సదుపాయాలు,ఖర్చులు తదితర అంశాలపై కెజిబివి పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేజీబీవీ పాఠశాలల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనుమతి లేకుండా ఎవ్వరినీ పాఠశాల ప్రాంగణంలోకి అనుమతించరాదని తెలిపారు. ద్యార్థినుల సంక్షేమం, భద్రత,సౌకర్యాల పరిరక్షణలో ప్రిన్సిపాళ్లు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.మరుగుదొడ్ల పరిశుభ్రత,సురక్షిత తాగునీరు, నాణ్యమైన ఆహారం,విద్యార్థినుల నిద్రకు తగిన వసతులు వంటి కనీస మౌలిక సదుపాయాలపై ఎలాంటి రాజీ పడరాదని తెలిపారు. పాఠశాలలకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగించి, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి,కేజీబీవీ ఫైనాన్స్ అధికారి మధుసుధన్, కోఆర్డినేటర్ హంపయ్య, సంబంధిత అధికారులు,కేజీబీవీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, మార్చి 17,(విజన్ ఆంధ్రా); కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణలో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు..మజార్, శ్రావణ్ రెడ్డి, రమేష్, ఎస్ఎన్ రెడ్డి, రాజేశ్వర్, ఎస్. రమేష్, నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను చెల్లింపుదారులకు శుభవార్త

## వడ్డీలో 50-శాతం రాయితీ కల్పించిన ఎపి ప్రభుత్వం

అమరావతి,మార్చి17 : మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపుదారు లకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. ఆస్తి పన్ను బకాయిలు పెరిగిపోయిన నేపథ్యంలో బకాయిల వసూలు కోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు పేరుకుపోయిన ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీలో 50 శాతం రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ జీవో నెంబర్ 58ని విడుదల చేశారు.

# రైతులకు సకాలంలో రాయితీలను అందజేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి దామెర మండలం పులుకుర్తిలో డ్రిప్పు విధానంలో సాగు చేస్తున్న ఆయిల్ పామ్, నడికూడ మండలం నర్సక్క పల్లి లో మిర్చి పంటలను పరిశీలించిన కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 17 ( విజన్ ఆంధ్ర ): ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులకు సకాలంలో రాయితీలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం ప్రభుత్వ రాయితీతో డ్రిప్పు విధానంలో హనుమకొండ జిల్లా దామెర మండలం పులకుర్తి లో ఆయిల్ పంప్ పంట, నడికూడ మండలం నర్సక్క పల్లి లో మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న మిర్చి పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత రైతులకు ప్రభుత్వం నుండి రాయితీపై వచ్చిన డ్రిప్పు పరికరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా పంటలకు సంబంధించిన వివరాలను రైతులు, ఉ ద్యాన శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ మొక్కను జిల్లా కలెక్టర్ నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన పంటలకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్, మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న మిర్చి పంటల రైతులు రాయితీని సద్వినియోగం చేసుకొని మంచి లాభాలు వచ్చే విధంగా పంట ఉత్పత్తి సాధించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ, పరకాల ఆర్డిఓ నారాయణ, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# పీఎంఎఫ్‌బీవైతో రైతులకు భారీ భరోసా

### ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్నకు కేంద్రం సమాధానం



ఖమ్మం బ్యూరో మార్చ్ 17 (విజన్ ఆంధ్రా) దేశవ్యాప్తంగా రైతులకు పంట నష్టాల సమయంలో ఆర్థిక భరోసా కల్పించే ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (ాపీఖీదీ) ద్వారా గత నాలుగేళ్లలో భారీ స్థాయిలో క్లెయిమ్‌లు చెల్లించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల సహాయ మంత్రి భగీరథ్ చౌదరి లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం, 2021–22 నుంచి 2024–25 (డిసెంబర్ 31, 2025 వరకు) కాలంలో రైతులకు బీమా కంపెనీలు కలిపి రూ.75,450.58 కోట్ల క్లెయిమ్‌లు చెల్లించాయి. ఇందులో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ూ×జ) అత్యధికంగా రూ.32,380 కోట్లకు పైగా చెల్లింపులు చేసి అగ్రస్థానంలో నిలిచింది. అదేవిధంగా హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో, ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్, ఇండస్లాండ్ జనరల్ ఇన్సూరెన్స్, యూనివర్సల్ సోంపో వంటి సంస్థలు కూడా వేల కోట్ల రూపాయల క్లెయిమ్‌లను చెల్లించాయి.బీమా సంస్థల భాగస్వామ్యంపీఎంఎఫ్‌బీవై అమలులో ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేట్ రంగ బీమా సంస్థలు కూడా భాగస్వామ్యంగా పనిచేస్తున్నాయని కేంద్రం తెలిపింది. ప్రభుత్వ రంగంలో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ, నేషనల్ ఇన్సూరెన్స్, న్యూ ఇండియా అష్యూరెన్స్, ఓరియంటల్ ఇన్సూరెన్స్, యునైటెడ్ ఇండియా వంటి సంస్థలు ఉన్నాయి. ప్రైవేట్ రంగంలో బజాజ్ అలియాంజ్, హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో, ఐసీఐసీఐ లాంబార్డ్, ఐఎఫ్ఎఫ్‌సీవో టోకియో, ఎస్బీఐ జనరల్, టాటా–ఏఐజీ తదితర సంస్థలు పథకం అమలులో భాగమయ్యాయి.ప్రైవేట్ కంపెనీల వెనుకంజఅయితే గత నాలుగేళ్లలో కొన్ని ప్రైవేట్ బీమా కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన టెండర్లలో పాల్గొనలేదని కేంద్రం వెల్లడించింది. రహేజా క్యుబీఈ, గో–డిజిట్, రాయల్ సుందరం, శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలు ఈ ప్రక్రియలో భాగం కాలేదని స్పష్టం చేసింది.ఇక క్లెయిమ్‌ల చెల్లింపుల పెరుగుదల లేదా తగ్గుదల ప్రధానంగా ప్రకృతి వైపరీత్యాలపై ఆధారపడి ఉంటుందని కేంద్రం పేర్కొంది. వర్షాభావం, వరదలు, తుఫాన్లు వంటి పరిస్థితులు ఎక్కువగా ఉన్న సంవత్సరాల్లో క్లెయిమ్‌లు పెరుగుతాయని, పరిస్థితులు అనుకూలంగా ఉంటే తగ్గుతాయని తెలిపింది.అంతేకాకుండా, రైతుల నమోదు, బీమా కింద ఉన్న భూభాగం, రైతులు చెల్లించిన ప్రీమియం, కంపెనీలు చెల్లించిన క్లెయిమ్‌లకు వివరాలు తెలిపింది.మొత్తంగా పీఎంఎఫ్‌బీవై పథకం రైతులకు పంట నష్టాల సమయంలో కీలక భద్రతగా నిలుస్తూ, పెద్ద ఎత్తున ఆర్థిక సాయం అందిస్తున్నదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.

# విలీన గ్రామాల ప్రజలకు తప్పని తిప్పలు

### ఏడాది గడుస్తున్న జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్ కావడం లేదు... అధికారులకు ఆదాయం మీద ఉన్న ఆసక్తి ప్రజల సమస్యలపై లేదు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 17,(విజన్ ఆంధ్ర)మున్సిపల్ కార్పొరేషన్ గా ఉన్నతి చెంది ఏడాది గడిచిన అధికారులకు మాత్రం ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పట్టింపులేదనే విమర్శలు ప్రజల్లో వెలువెత్తుతున్నాయి. మంచిర్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్ గా ఉన్నతి చెందిన తర్వాత నస్పూర్, వేంపల్లి, ముల్కల్ల, గుడిపేట, చందనపూర్ గ్రామాలు విలీనం అయ్యాయి. ఇక అప్పటినుండి ఆ గ్రామ ప్రజలకు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్లోనే పొందాల్సి ఉంటుంది. కానీ ఏడాది గడిచిన ఇప్పటివరకు ఆ గ్రామ ప్రజలకు సాధారణ పత్రాలు సంబందిత అధికారులు అందజేస్తున్నారు. వాటిని ఇతరాత్ర వాటికీ మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకుంటున్నారు. మీ సేవా నిర్వాహకులు మాత్రం దరఖాస్తు దారులను తిరిగి కార్పొరేషన్ కార్యాలయానికి పంపిస్తున్నారు.అక్కడ తమ వద్ద ఏమిలేదని, అన్లైన్ లో కావడం లేదని తెలుపుతున్నారు. కార్పొరేషన్ అధికారుల వద్ద నిలిచి పోయాయని అనడం తో మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. కార్పొరేషన్ అధికారులు మాత్రం ఇంకా విలీన గ్రామాల కు సంబంధించి ఉ న్నతాధికారుల వద్ద పెండింగ్లో ఉన్నాయని అనడంతో చేసేది ఏమిలేక మిన్నకుండి పోతున్నారు.

**ఆదాయం పై ఉన్న ఆసక్తి ప్రజా సమస్యలు పరిష్కరించడం లో లేదు....**

మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అయిన గ్రామాల్లో ఇంటి పన్నులు వసూలు చేయడం లో ఉన్న ఆసక్తి మిగతా వాటిపై ఎందుకు లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. కార్పొరేషన్ కు ఆదాయం వచ్చే వాటిపై అధికారులు ఎక్కువ మక్కువ చూపుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.ఇప్పటికి పెన్షన్ లు కూడ అందడం లేదు.సిడిఎంఏ అధికారుల వద్ద ఇదివరకే గ్రామానికి సంబంధించిన పూర్తి సమాచారం ఉ ంటుంది.అక్కడ వీటికి సంబంధించి ఓక సాఫ్ట్ వేర్ కాపీని మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల లేదా సంబంధిత మండల పరిషత్ కార్యాలయానికి పంపిస్తారు. అక్కడినుండి మున్సిపల్ కార్పొరేషన్ లో మెర్జ్ చేస్తారు. ఇక్కడ గ్రామాల సమాచారం ఇందులో మెర్జ్ చేస్తే ప్రజల సమస్యల పరిష్కారం సమాసిపోతుంది. అయినప్పటికీ కార్పొరేషన్ అధికారులు గ్రామాల సమాచారం ఉన్నతాధికారులకు పంపించిన ఆలస్యం అవుతుంది.మరి విలీన గ్రామాల ప్రజలు ఇంకెంత కాలం వేచి చూడాలో చూద్దాం...

**ఆర్థిక సంవత్సరం అనంతరం సమస్య పరిష్కారం...**

**మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. అన్వేష్...**

కార్పొరేషన్ పరిధిలో గల ఐదు విలీన గ్రామాలకు సంబందించి జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్ ద్వారా పొందేందుకు దరఖాస్తు దారులకు ఇబ్బందులు తప్పడం లేదు. వీటికి సంబందించి సి డి ఏం ఏ అధికారులకు కార్పొరేషన్ నుండి పూర్తి సమాచారం అందజేశాము. అక్కడి నుండి మండల పరిషత్ కార్యాలయానికి డేటా సెండ్ చేస్తే అప్పుడు కార్పొరేషన్ లో మెర్జ్ అవుతాయి. అంతే కాకుండా పెన్షన్స్ కూడ నిలిచిపోయాయి. ఇవన్నీ ఆర్థిక సంవత్సరం ముగిసేసరికి అంటే ఏప్రిల్ నెలవరకు పూర్తి స్థాయిలో సమస్య పరిష్కారం అయ్యేటట్లు ఉంది..

# సారంగాపూర్ గ్యాస్ గోదాంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదు ప్రజలు ఆందోళన చెందవద్దు



నిర్మల్ జిల్లా, మార్చి 17,(విజన్ ఆంధ్రా);జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరా, భద్రతా ప్రమాణాల అమలును పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని గ్యాస్ సిలిండర్ గోదాంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యాస్ సరఫరాలో జరుగుతున్న జాప్యం, గోదాం నిర్వహణలో భద్రతా ప్రమాణాల లోపాలపై ఆమె ఏజెన్సీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వినియోగదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, సిలిండర్ బుకింగ్ చేసిన తర్వాత వినియోగదారులు ఏజెన్సీల వద్దకు రావాల్సిన అవసరం లేదని, నిర్ణీత గడువులోగా సిలిండర్లు గ్రామాలకు డోర్ డెలివరీ చేయాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. సిలిండర్ల సరఫరాలో జాప్యం జరిగితే లేదా వినియోగదారులకు ఇబ్బందులు కలిగితే సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. జిల్లాలో సరిపడా నిల్వలు ఉన్నాయని, యథావిధిగా సరఫరా జరుగుతుందని చెప్పారు. గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టించడం, కృత్రిమ కొరత సృష్టించడం లేదా బ్లాక్‌లో విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం గోదాం లోపల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉన్న ప్రదేశంలో అవసరమైన ఫైర్ ఎక్స్టింగ్విషర్లు ఉండాలని ఆదేశించారు. భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.తక్షణమే తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జిల్లాలోని గ్యాస్ గోదాములను తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలపై సమగ్ర చెక్‌లిస్ట్ రూపొందించాలని ఆదేశించారు. ఫైర్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని నిబంధనలు పాటించని ఏజెన్సీలపై చట్టప్రకారం భారీ జరిమానాలు విధించాలని సూచించారు. గ్యాస్ గోదాముల నిర్వహణ, భద్రతా చర్యల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని హెచ్చరించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసీల్దార్ సంధ్యారాణి, రెవెన్యూ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం లో దైవత్వాన్ని ఋజువు చేసిన ఎమ్మెల్యే సాబ్

### బాదిత కుటుంబానికి బరోసా ఇచ్చే నాయకుడు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బొజ్యా తండా బాధిత కుటుంబానికి సహాయం





జూలూరుపాడు మార్చి 18 (విజన్ ఆంధ్ర)వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు ఈరోజు భద్రాద్రి జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల పరిధిలోని బోజ్యా తండా గ్రామపంచాయతీ నందు అనారోగ్యంతో మంచానికే పరిమితమైన లావుడియా శాంతి కుటుంబ సభ్యులకు 75 కేజీల బియ్యాన్ని అందజేసి వారికి మనోధైర్యం కల్పించిన మంగీలాల్ నాయక్ ఈ సందర్భంగా జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ, వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడని, పేదల సమస్యలు తెలుసుకుని వెంటనే స్పందిస్తూ సహాయం చేయడం ఆయన ప్రత్యేకత అని అన్నారు. ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు వారి కుటుంబానికి అండగా నిలబడి సహాయం చేయాలనే ఆలోచనతోనే ఎమ్మెల్యే తమకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రజల పట్ల ఆయన చూపుతున్న సేవాభావం ఇతర నాయకులకు ఆదర్శంగా నిలుస్తుందని మంగీలాల్ నాయక్ పేర్కొన్నారుఈ కార్యక్రమంలో టీపీసీసీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి గూగులోత్ శ్రీనివాసరావు, మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకట్ రామ్, ఆశా వర్కర్ మాలోత్ సునీత, బానోత్ పరశురాం, ధరంసోత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేసును విరమించుకున్న విజన్ ఆంధ్ర పాత్రికేయుడు

నిర్మల్. మార్చ్ 17. (విజన్ ఆంధ్ర) : నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండల విజన్ ఆంధ్ర ప్రతినిధి మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు బొజ్జ అశోక్ పై 09/03/2026 రోజున మండలంలో సమాచారం మేరకు మండలంలో సందర్శిస్తున్నపుడు మునిపల్లి గ్రామంలో ఉదయం 7 గం. ల సమయంలో కూలీల సంక్షేమం కోసం విచారించగా పని చేయకుండా కూలీలను కేవలం ఫోటోలు తీసుకుని తర్వాత 4 గంటల తర్వాత మరోసారి కేవలం ఫోటో తీసుకుని హాజరు వేస్తుండడం గమనించి సాక్షాధారాలతో మీడియాకు వివరాలు పంపి కథనాలు వచ్చేలా చేయడంతో మునిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి 200 ల మంది అమాయక కూలీలను రెచ్చగొట్టి అశోక్ లేని సమయంలో గ్రామానికి చేరుకొని గ్రామంలో నానా హంగామా సృష్టించాడు దీంతో అశోక్ 100 కు డయల్ చేసి పోలీసులకు పిర్యాదు చేయడంతో మరునాడు వెంకట్ రెడ్డి లక్ష్మణచంద పోలీస్ స్టేషన్ లో తాను చేసిన నిందారోపణలు, దౌర్జన్యం పై చేతులు జోడించి క్షమాపణలు వేడుకోవడంతో అశోక్ కేసును విరమించుకున్నాడు.

## అక్రమ మొరం తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, మార్చి 17,(విజన్ ఆంధ్రా);అక్రమ మొరం తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు.మంగళవారం సారంగాపూర్ మండలంలోని జాం గ్రామ చెరువు సమీపంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల అవసరాల కోసం మొరం తవ్వకాలు చేపట్టాల్సి వచ్చినప్పుడు తప్పనిసరిగా రెవెన్యూ అధికారుల అనుమతి పొందిన తర్వాత మాత్రమే తవ్వకాలు చేయాలని సూచించారు. అక్రమ మొరం తవ్వకాలపై రెవెన్యూ అధికారులు పటిష్ట నిఘా ఉంచాలని ఆదేశించారు.మొరం, ఇసుక అక్రమ తవ్వకాలు చేసే వారిపై అలాగే అక్రమంగా రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మైనింగ్ అధికారి హరి ప్రసాద్, తహసిల్దార్ సంధ్యారాణి, రెవెన్యూ అధికారులు, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు చేరువ కావాలి

## ఆధునిక సాగు పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, మార్చి 17,(విజన్ ఆంధ్రా);వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ఆత్మ' (ూుహీూ) జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయ అభివృద్ధి కోసం వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖలు సమన్వయంతో కార్యక్రమాలు అమలు చేయాలని పేర్కొన్నారు.ప్రత్యేకంగా మత్స్య సంపద అభివృద్ధిపై దృష్టి సారించాలని, చేపల పెంపకం, నిల్వ, హార్వెస్టింగ్ అనంతరం చేపట్టాల్సిన ఆధునిక సాంకేతిక విధానాలపై రైతు సమూహాలు, మహిళా సంఘాలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. దీంతో మత్స్య ఆధారిత విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై రైతుల్లో అవగాహన పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు.రైతులకు సులభంగా అర్థమయ్యే విధంగా ప్రతి శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ రూపొందించిన వీడియోలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు, ప్రత్యక్ష నమూనాలు ప్రదర్శించాలని స్పష్టం చేశారు. రాబోయే మూడు నెలల కాలం వ్యవసాయ పరంగా కీలకమని, వర్షాకాలం ప్రారంభానికి ముందే అన్ని శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయాలని అధికారులకు గడువు విధించారు.ప్రతి మండలంలో ఎంపీడీఓలు నాయకత్వ బాధ్యతలు చేపట్టి అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే జిల్లాలో త్వరలోనే 'కిసాన్ మేళా' నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ మేళాలో ప్రగతిశీల రైతులను ఆహ్వానించి వారి అనుభవాలను ఇతర రైతులతో పంచుకునేలా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అదేవిధంగా సేంద్రీయ వ్యవసాయం, కిచెన్ గార్డెనింగ్, రూఫ్‌టాప్ గార్డెనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియా, ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని డీపీఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, మత్స్య శాఖ ఎడి రాజ నర్సయ్య, వెటర్నరీ అధికారి బాలిగ్ అహ్మద్, జెడ్పీ సీఈవో శంకర్, ఎల్డీఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, ఆత్మ కమిటీ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



హొనస్పూర్, మార్చి 17 (విజన్ ఆంధ్ర) :హొ మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ కేజీబీవీ పాఠశాల (కళాశాల) లో 56 మంది విద్యార్థులకు మంగళవారం కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్పొరేటర్ పుట్ట యశోద, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్. అనిత ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేజీబీవీ నస్పూర్ పాఠశాలలో విద్యార్థులందరికీ కంటి పరీక్షలు స్క్రీనింగ్ చేసిన తర్వాత వారిలో 56 మంది విద్యార్థులకు కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది. కంటికి సంబంధించిన వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దూరదృష్టి తో చాలామంది లోపంతో ఉన్నందున వారికి తగు జాగ్రత్తలు తీసుకొనడం పోషకాహారాలు తీసుకొనడం విటమిన్ ఏ కు సంబంధించిన ఆహార పదార్థాలు, ఆకుకూరలు తినడం ద్వారా విటమిన్ ఏ సమృద్ధిగా లభిస్తుందని కంటికి సంబంధించిన చిన్న చిన్న వ్యాధులను దూరం చేసుకోవచ్చునని ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ అంధత్వ నివారణ, ఆర్ బి ఎస్ కే కార్యక్రమంలో ద్వారా జిల్లాకు 165 మంది పిల్లలకు కంటి అద్దాలు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు క్యాన్సర్లు రాకుండా నిరోధించే బాలికలకు ఇచ్చే హెచ్పీవీ వ్యాక్సినేషన్, రక్తహీనత రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పోషకాహారులు, వైద్యులు ఇచ్చే మందులను సక్రమంగా వాడడం కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం చిన్న చిన్న వ్యాధులకు తక్షణమే స్పందించి మందులు తీసుకొనడం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మౌనిక, నస్పూర్ తాసిల్దార్ సంతోష్, వైద్యులు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ హరిప్రియ, ఆర్ బి ఎస్ కే వైద్యులు, వైద్య సిబ్బంది సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ పద్మ, మార్త సునీల్,హొ కంటికి సంబంధించిన జిల్లా నోడల్ అధికారి శంకర్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హోటల్ లు తనిఖీ పలువురి పై కేసు నమోదు



కాగజ్ నగర్/ఆసిఫాబాద్ ప్రతినిధి(విజన్ ఆంధ్ర):కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని అహోటళ్లు, టిఫిన్ సెంటర్లు, దాబా లలో కేరమేరి ఎస్సై మధుకర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.వ్యాపార సంస్థల్లో వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్లను పరిశీలించి,తనిఖీల్లో మిస్పా దాబా (రాథోడ్ విక్రమ్), ఆద్య దాబా(రాథోడ్ సుదర్శన్), పద్మ టిఫిన్ సెంటర్ (ముజాంబిల్ సైద్), అగ్ర స్వీట్ హౌస్ (సనే చునిలాల్)లలో 4 డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్నట్లు గుర్తించి హోటల్ యజమానులపై ఎస్సై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ హోటళ్లు, దాభాలు,టిఫిన్ సెంటర్లలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను మాత్రమే వినియోగించాలని సూచించారు. డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. వ్యాపార సంస్థలు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు.

# బిసి హాస్టల్ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలి

## –గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ శాఖ సంఘం డిమాండ్

శేరిలింగంపల్లి. మార్చి 17: (విజన్ ఆంధ్ర)గోపినగర్ లోని శేరిలింగంపల్లి మండల బిసి బాలుర వసతి గృహం స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్, శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, రంగారెడ్డి జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి డిప్యూటీ డైరెక్టర్ కేశురాంలతో పాటు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లకు వినతి పత్రాలు అందజేశారు. వసతి గృహం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న ప్రహరి నిర్మాణం చేపట్టడం లేదని సంక్షేమ సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహానికి రక్షణ లేకపోవడంతో ప్రాంగణం కబ్జాలకు గురవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బాలుర వసతి గృహం స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గోపినగర్, బాపునగర్, నెహ్రూనగర్ బస్తీల వాసులు పాల్గొన్నారు



# అసైన్డ్ భూముల్లో అక్రమ వ్యాపారాలు చేస్తే పట్టాల రద్దు

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా, మార్చి 17,(విజన్ ఆంధ్రా);ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూముల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారుతానూర్ మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులు తమకు కేటాయించిన ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో సాగు చేయకుండా వాటిని ఇతర వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చినట్లు ఆమె తెలిపారు. ముఖ్యంగా కొందరు మొరం వ్యాపారం సాగిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తులను గుర్తించి, వారి పేరిట ఉన్న పట్టాలను తక్షణమే రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ అసైన్డ్ భూములను అర్హులైన పేదలు సాగు నిమిత్తం మాత్రమే వినియోగించుకోవాలని, వాటిని ఇతరులకు విక్రయించడం లేదా వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.ఇలాంటి అక్రమాలపై అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగిస్తారని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే వారి పట్టాలను రద్దు చేసి భూములను ప్రభుత్వానికి తిరిగి స్వాధీనం చేసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు

# వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## – జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 17, (విజన్ ఆంధ్ర) గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా తాంసి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మిత్ర ఎన్జీఓ సహకారంతో ఏర్పాటు చేసిన రూ. 2 లక్షల విలువైన నూతన వైద్య పరికరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో విభాగాలను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. లేబర్ రూమ్‌లో అవసరమైన టేబుల్స్, స్ట్రెచర్లు, డిజిటల్ బీపీ అపారటస్, రోగుల భద్రత కోసం సీసీటీవీ కెమెరాలను విరాళంగా అందించిన ఎస్బిఐ అధికారులకు, మిత్ర ఎన్జీఓ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు చిన్నపాటి అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ఆరోగ్య ఉప కేంద్రాలు లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. సకాలంలో వైద్యం చేయించుకోవడం ద్వారా పెద్ద వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని, ప్రజలు ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకాన్ని పెంచుకోవాలని కోరారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ త్వరలోనే జిల్లాలో ప్రతి మహిళకు 'హెల్త్ ప్రొఫైల్' తయారు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పీహెచ్‌సీ, సబ్ సెంటర్ల స్థాయిలో ప్రతిరోజూ 50 మంది మహిళలకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య స్థితిగతులను నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రామచంద్ర రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఉత్పల్ కుమార్, డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, తహసీల్దార్ లక్ష్మీ, ఎంపీడీఓ మోహన్ రెడ్డి, తాంసి బ్రాంచ్ మేనేజర్ శైలేష్, మైత్రి హోలిస్టిక్ హెల్త్ సొసైటీ లక్ష్మి రెడ్డి, డాక్టర్ శ్రావ్య వాణి, సర్పంచ్ సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ గంగారెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ అందించాలి

## –జిల్లా కలెక్టర్ హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 9 నుండి 14 సంవత్సరాల లోపు గల బాలికలకు ప్రతి ఒక్కరికి హెచ్.పి.వి.వ్యాక్సిన్ అందించాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం తిర్యాని మండల కేంద్రంలోని చింతపల్లిలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను నీతి అయోగ్ కేంద్ర ప్రతినిధి అశ్ల శర్మతో కలిసి కలెక్టర్ అకస్మికంగా తనిఖిలు నిర్వహించారు. ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్, రోగుల వార్డులు, మందుల నిల్వల గదిని, ప్రసూతి పట్టికను, పరిశీలించి నెలలోఎన్ని ప్రసుతీలు జరుగుతున్నాయని, అడిగి తెలుసుకున్నారు. వైద్యం కోసం వచ్చేవారినికి శ్రద్ధ జలం అందించే ఆర్ ఓ ప్లాంట్ ను వెంటనే మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఆసుపత్రికి చికిత్స కొరకు వచ్చే వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 9 నుండి 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్. పి. వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ అందించాలన్నారు. ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో సంపూర్ణత అభియాన్ లో భాగంగా పశువులకు ఉచితంగా గాలికుంటు నిరోధిక టీకాలు అందించే కార్యక్రమంలో పాల్గొని మండలంలో 100% పశువులకు టీకాలు వేయాలన్నారు. ప్రతిరోజు మూడు గ్రామాల చొప్పున టీకాలు అందించే కార్యక్రమం చేపట్టాలన్నారు. అనంతరం మండలంలోని విజయనగరం కాలనీలో నిర్మిస్తున్న జంగుబాయి మండల సమాఖ్య భవనంను పరిశీలించి, భవన పనులు 90% వరకు పూర్తయినవి అని, మిగిలిన డోర్లు, కిటికీలు, బిగించే పనులు పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సౌకర్యం కల్పించి త్వరలో ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. మండలంలోని మహిళా సంఘాలు మండల సమాఖ్య సమావేశాలు నిర్వహించుటకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మండల సమైఖ్య సభ్యులు జిల్లా కలెక్టర్ గారిని నీతి అయోగ్ కేంద్ర ప్రతినిదిని శాలువాలతో సన్మనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి, రమాదేవి, తిర్యాని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వేముల మల్లేష్, ఎ. పి.ఎం శ్రీనివాస్, వైద్యులు, సిబ్బంది, సంపూర్ణత అభియాన్ జిల్లా సమన్వయ,కర్త బాల రాజు, మండల సమాఖ్య సభ్యులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం ప్రారంభం

## – జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 17, (విజన్ ఆంధ్ర) పశువుల సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామూహిక ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రజాపాలనబిప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో 8వ విద్యా జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని, అవగాహన కల్పించే ప్రచార రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా పశువులకు టీకాలు వేసే ప్రక్రియను స్వయంగా పరిశీలించి, కార్యాలయ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటి నీరుపోశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా ఉన్న 2,90,000 ఆవులు, 48,000 గేదెలకు ఈ నెల రోజుల పాటు సాగే ప్రత్యేక కార్యక్రమంలో టీకాలు వేయనున్నట్లు తెలిపారు. పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి వల్ల పాడి రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని, అందుకే రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు ఉచితంగా టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు. ప్రచార రథం ద్వారా పల్లెల్లో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ పశువైద్యశాల రికార్డులను తనిఖీ చేసి, అందుబాటులో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం గ్రంథాలయాన్ని, గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రామారావు, డాక్టర్ లావణ్య, తహసిల్దార్ రాజ్ మోహన్, రైతులు, గ్రామస్తులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# తలమడుగు తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో చలివేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 17, (విజన్ ఆంధ్ర) వేసవికాలం నేపథ్యంలో మంగళవారం ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో చలి వేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా
పాల్గొన్న తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీఓ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు.

# డాక్టర్ కవిత రెడ్డిని ఘనంగా సన్మానించిన నిజామాబాద్ ఐఎంఏ బృందం



నిజామాబాద్ మార్చ్17:( విజన్ ఆంధ్ర)ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ గా పదవి భాధ్యతలు స్వీకరించినప్రముఖ వైద్యురాలుడాక్టర్ కవితారెడ్డి ని మంగళవారం నిజామాబాద్ నగరంలోని ఆమె స్వగృహంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ శాఖ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డాక్టర్ కవితారెడ్డికి పూల మొక్కను అందజేసి, శాలువ తో ఘనంగా సన్మానించారు అనంతరం ఐఎంఎ నిజామాబాద్ అధ్యక్షులు డా. విశాల్ ఆకుల ,ప్రధాన కార్యదర్శి డా. హరీష్ స్వామి మాట్లాడుతూ డా. కవిత రెడ్డిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ గా ప్రభుత్వం నియమించడం నిజామాబాద్ జిల్లా వైద్య వృత్తికి గర్వ కారణం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నేషనల్ నియోనటాలజీ ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. కె. శ్రీశైలం, ఏఎస్ ఐ రాష్ట్ర అధ్యక్షులు డా. టీ. జీవన్ రావు, డా. రమనేశ్వర్, సీనియర్ వైద్యులు డీఎల్ ఎన్ స్వామి, వినోద్ కుమార్ గుప్తా, అరవింద్ రెడ్డి, తానా జిల్లా అధ్యక్షులు డా. నవీన్ మాలు, వైద్యులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం క్రమశిక్షణకు ప్రతీక – జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## సోదర భావంతో ప్రతి ఒక్కరూ ఐక్యమత్తంగా ఉండాలి.

## పోలీస్ హెడ్ కోటర్స్ నందు ముస్లిం పోలీస్ సిబ్బందికి ఇఫ్తార్ విందు.

## సిబ్బందికి అందరికీ ముందుగా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన- జిల్లా ఎస్పీ



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 17, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం ఈ మంగళ వారం సాయంత్రం స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ముస్లిం పోలీస్ సిబ్బంది కి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రంజాన్ మాసం క్రమశిక్షణకు భ్రాతృత్వానికి ప్రతిక అని తెలియజేశారు. సిబ్బంది అందరూ సోదర భావంతో ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా ఉండాలని, శాంతి సామరస్యాలతో సంతోషకర జీవితాన్ని గడపాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థలో మతసామరస్యాన్ని పెంపొందించే విధంగా పండుగల నిర్వహణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రార్థనలో అనంతరం ఉపవాస దీక్షలను విరమించారు. కలిసికట్టుగా ప్రజల సేవల కోసం శాంతిభద్రతలను పరిరక్షిస్తూ కృషి చేద్దామన్నారు. అనంతరం సిబ్బందితో కలిసి భోజన కార్యక్రమాన్ని నిర్వహించి పాల్గొన్నారు. సిబ్బంది అందరికీ ముందుగానే పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి సురేందర్ రావు, పి మౌనిక, డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, పట్టణ సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరాలో జాప్యం వద్దు


## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
## వినియోగదారులకు ఇబ్బందులు కలిగితే కఠిన చర్యలు
## గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో కలెక్టర్ సమీక్ష



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రజలకు గ్యాస్ సిలిండర్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అవసరం ఉన్న ప్రతి వినియోగదారుడికి సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లాలో గ్యాస్ సిలిండర్ సరఫరా మరియు పెండింగ్ కస్టమ్ మిల్లింగ్ రైస్ రికవరీ అంశాలపై పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సివిల్ సప్లై అధికారులకు కీలక సూచనలు చేశారు. జిల్లాలో గ్యాస్ కొరత ఏ విధంగానూ లేదని, ప్రజలకు గ్యాస్ సిలిండర్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి వినియోగదారుడికి సమయానికి సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, రైస్ మిల్లర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యం రికవరీని క్రమం తప్పకుండా చేపట్టాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సమయానుకూలంగా బియ్యం వసూలు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల డిఎం, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# రణరంగంగా మారిన నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

## కమిషనర్ ఛాంబర్ ఎదుట బైఠాయించిన మున్సిపల్ కార్మికులు పరిస్థితి ఉద్రిక్తం
## ధర్నా కార్యక్రమంలో అపస్మారక స్థితికి చేరుకున్న మహిళా కార్మికులు





నిజామాబాద్ మార్చ్17:( విజన్ ఆంధ్ర)నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మంగళవారం మున్సిపల్ కార్మికుల వేతనాలు చెల్లించాలంటూ సిపిఐ సిపిఎం ఎ టి యు సి ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమం రణరంగంగా మారింది. మున్సిపల్ కమిషనర్ చాంబర్ ముందు కార్మికులు బైఠాయించి సుమారు అరగంటసేపు నిరసన తెలిపారు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు ఆందోళన కారులను అక్కడి నుంచి వదిలి వెళ్లాలని కోరారు. దీంతో కార్మికులు అంతా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మెట్లపై కూర్చుని సైతం తమ డిమాండ్లు నెరవేరే వరకు ఇక్కడ నుండి వెల్లబోమని భీస్మించుకొని కూర్చుండి పోయారు. అయితే ఇది ఇలా ఉండగా రెండవ అంతస్తులో ఉండే డిప్యూటీ కమిషనర్ను కలిసి తమ సమస్యను విన్నవించడానికి వెళ్లిన మహిళా కార్మికులు డిప్యూటీ కమిషనర్ తలుపు మూసి ఉంచటంతో వాటిని తెరవాలని చేతులతో బాధదంతో ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులకు మహిళా కార్మికులకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. దీంతో ముగ్గురు మహిళలు అపస్మారక స్థితికి చేరుకొని పడిపోయారు దీంతో ఫోటోలైన మున్సిపల్ కార్మికులు రెండు నెలలుగా తమకు వేతనాలు అందడం లేదని అలాగే ప్రభుత్వం నుండి తమకు కావాల్సిన దుస్తులు, చెప్పులు కూడా ఇవ్వడం లేదని ఉన్నవారిని తీసివేస్తామని అవసరం ఉన్న వారిని వీధుల్లో ఉంచుతామని ప్రభుత్వం ఇటీవల చెప్పడంతో ఆందోళనకు గురైన వారు తాము ఆందోళన చేపట్టినట్లు వీలైనంత త్వరగా తమ ఆందోళన పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అపస్మారక స్థితికి చేరుకున్న మహిళలను 108 అంబులెన్స్ వాహనంలో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# రుద్రాక్ష కాయలను పిఏసి చైర్మన్ గాంధీ కి బహుకరించిన కాలనీవాసులు



శేరిలింగంపల్లి.మార్చి 17: (విజన్ ఆంధ్ర)గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సాయి వైభవ్ కాలనీ లో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా నాటిన రుద్రాక్ష మొక్కకు కాసిన రుద్రాక్ష కాయలను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బహుకరించిన కాలనీ వాసులు ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయి వైభవ్ కాలనీ వాసులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని, కాలనీ వాసులు పట్టుదలకు నిదర్శనం అని, కాలనీ లో నా చేతుల మీదుగా అన్ని రకాల మొక్కలు పూలు, పండ్ల మొక్కలు, రుద్రాక్ష మొక్కలు నాటించడం జరిగినది అని రుద్రాక్షా మొక్కకు కాసిన మొదటి కాపు రుద్రక్షా కాయలను నాకు అందచేయడం చాలా సంతోషంగా ఉంది అని, కాలనీ వాసులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని, కాలనీ వాసుల పట్టుదల కు నిదర్శనం అని, సాయి వైభవ్ కాలనీ హరిత శోభిత వనంగా విరాజిల్లునని,ఇతర కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచారు అని రుద్రాక్ష ( రుద్ర+అక్ష = రుద్రాక్ష దేవదేవుడైన పరమేశ్వరుని స్వరూపమని హిందువుల నమ్మకం. రుద్రుని (శివుడు) అక్షుల నుండి జాలువారిన నీటి బిందువులు భువికి జారి మొక్కలుగా మొలచి వృక్షాలుగా మారినవని అంటారు. అలాంటి వృక్షాలకు కాసిన కాయలను రుద్రాక్షలు అని పిలుస్తారు అని తెలియచేసారు. శివుని కన్నీటి బిందువుల నుండి ఉద్భవించిందని నమ్మే పవిత్రమైన గింజ. ఇది ఆధ్యాత్మిక వృద్ధి, మానసిక ప్రశాంతత, మరియు శారీరక ఆరోగ్యాన్ని పెంచడానికి, అలాగే ఒత్తిడిని తగ్గించడానికి ధరిస్తారు. 1 నుండి 21 ముఖాల వరకు ఉండే వివిధ రకాల రుద్రాక్షలు, 5 ముఖాల (పంచముఖి) రుద్రాక్ష అత్యంత సాధారణమైనది అని తెలిపారు

ఈ కార్యక్రమంలో సాయి వైభవ్ కాలనీ వాసులు పద్మ, సత్యనారాయణ, సుజిత్, శ్రీనివాస్, అశోక్, రాజు, నవీన్ ,సిద్దార్థ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇటానగర్‌లో విరిగిపడ్డ కొండచరియలు గోడకూలి నలుగురు మృత్యువాత

ఇటానగర్,మార్చి17 : కొండచరియలు విరిగిపడడంతో గోడ కూలి నలుగురు మృతి చెందారు. ముగ్గురికి గాయాలయ్యాయని ఇటానగర్ అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సోమవారం సాయంత్రం ఇటానగర్‌లో నీతి బీహార్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. మృతి చెందిన వారిని చోకి తసర్, రతన్ బర్మాన్, గోడక్ రాజా, గోడక్ టాబిన్‌లుగా అధికారులు గుర్తించారు. నిర్మాణ పనుల్లో భాగంగా కొంతమంది కార్మికులు అక్కడ పనిచేస్తున్నారు.

# దవాత్ -ఏ-ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి.మార్చి 17: (విజన్ ఆంధ్ర)రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని హాఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని హాఫీజ్పెట్ లో సీనియర్ నాయకులు గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని , ,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని తెలిపారుఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు

# పశువులకు టీకాలు వేయించాలి

రాజన్న సిరిసిల్ల : పశువుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. కలెక్టరేట్ లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రచార రథాన్ని ఆమె ప్రారంభించారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 10 రోజుల్లోనే కొత్త భవనంలోకి మెడికల్ కాలేజీ!

## విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా తరగతులు ప్రారంభించాలి
## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవనంలో వెంటనే విద్యార్థులకు తరగతులు ప్రారంభించేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ కొత్త భవనాన్ని సందర్శించి, భవనంలో కొనసాగుతున్న ఫినిషింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా భవనంలోని పలు విభాగాలను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులకు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే 10 రోజుల్లోనే మెడికల్ కాలేజీని కొత్త భవనంలోకి షిఫ్ట్ చేసి విద్యార్థులకు తరగతి గదులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు. ప్రస్తుతంకళాశాల కొనసాగుతున్న భవనం నుంచి అవసరమైన పరికరాలను త్వరితగతిన కొత్త భవనానికి తరలించాలని సూచించారు. అలాగే ఆర్ అండ్ బి అధికారులకు భవనంలో ఎటువంటి లీకేజీలు లేకుండా చూసుకోవాలని, ప్రతి గదికి గది నంబర్లతో కళాశాల ఆవరణలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సౌకర్యార్థం తరగతి గదులు మరియు ప్రయోగశాలల్లో అవసరమైన అన్ని పరికరాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరలోనే ఈ భవనానికి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు కేటాయించిన స్థలాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. స్కూల్ భవనాల నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించి, ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులు ప్రణాళిక ప్రకారం కొనసాగించాలని ఇంజనీరింగ్ అధికారులు మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్, ఆర్ అండ్ బి కార్యనిర్వాహక ఇంజనీర్ దేశ్య నాయక్, ఈ డబ్ల్యూ ఐ డి సి కార్యనిర్వాహక ఇంజనీర్ రామచందర్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# జనాభా గణనలో తప్పులు దొర్లకూడదు

## అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్యా నాయక్
## నిబంధనలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి




వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : దేశాభివృద్ధిలో ఎంతో కీలకమైన జనాభా గణన దాదాపు 15 సంవత్సరాల తర్వాత చేపట్టడం జరుగుతుందని, ఇంతటి ముఖ్యమైన జనాభా గణన లో పొరపాట్లకు తావు ఇవ్వకుండా పకడ్బందీగా చేసేందుకు జిల్లా సెన్సస్ ఛార్జ్ అధికారులది ముఖ్య భూమిక ఉంటుందని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్. ఖీమ్యా నాయక్ సూచించారు. వనపర్తి ఐ డి ఓ సి సమావేశ మందిరంలో మార్చి 15 నుండి 17వ తేదీ వరకు జిల్లా సెన్సస్ చార్జి అధికారులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో మంగళవారం అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు విడుదలగా జనాభా గణన జరుగుతుందని ఇందులో భాగంగా మొదటి విడత మే 11 నుంచి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండో విడత 2027 ఫిబ్రవరి నెలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

తొలిసారి డిజిటల్ విధానంలో జనాభా గణన

భారతదేశ చరిత్రలో తొలిసారిగా దేశ జనాభా గణనను తప్పులు లేకుండా పకడ్బందీగా ఉండేందుకు డిజిటల్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. తొలి విడత జనాభా గణన ప్రారంభం కాక ముందు 15 రోజుల నుండి అంటే ఏప్రిల్ 26 నుండి మే, 10 వ తేది అర్ధరాత్రి వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. ఏప్రిల్ 26 నుండి 24/7 పనిచేసే ఈ సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియలో యజమాని తన స్వంత మొబైల్ లో లేదా కంప్యూటర్ లో ౦ఎ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ లో లాగిన్ అయి ఎన్యూమరేషన్ చేసుకోవచ్చని తెలిపారు. 16 భాషల్లో రూపొందించిన ఈ (హెచ్.ఎల్. ఒ) పోర్టల్ ద్వారా యజమాని స్వంతంగా తన ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, ఆస్తులు తదితర అన్ని అంశాలను ఆన్లైన్ ద్వారా పూర్తి చేసుకోవచ్చు. ఇంటి యజమాని చేసుకున్న స్వంత ఎన్యూమరేషన్ ఒక ప్రత్యేక సైట్ లో నిక్షిప్తమై ఉంటుందని, మే, 11 నుండి ప్రారంభం అయ్యే జనాభా గణనలో జనాభా గణన చేసే అధికారి ఆ ఇంటికి వెళ్లి అడిగినప్పుడు తాను స్వంతంగా ఎన్యూమరేషన్ చేసుకున్నాను అని తెలిపినప్పుడు ప్రత్యేకంగా నమోదు అయిన ఐ.డి ను తిరిగి తెరిచి అన్ని సరిచూసుకుని ఫైనల్ సబ్మిట్ చేసినప్పుడు మాత్రమే వివరాలు సర్వర్ లో శాశ్వతంగా నిక్షిప్తం అయిపోయాయని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ స్వంత ఎన్యూమరేషన్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జడ్పీ సి. ఈ. ఒ యాదయ్య, సి.పి. ఒ హరికృష్ణ, డి.పి. ఒ రఘునాథ్ రెడ్డి, ఎ.డి. మత్స్య శాఖ లక్ష్మప్ప, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు తదితరులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కళాప్రపంచం.. మానసిక ప్రశాంతతకు సోపానం!

## సాహిత్యం, సంగీతం, చిత్రలేఖనంతో ఒత్తిడి దూరం
## సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :కళలు సాహిత్యం మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో మంగళవారం పెబ్బేరు లో వనపర్తి జిల్లా రంగస్థల కళాకారులను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ "కళ కళ కోసం కాదు ప్రజల కోసం"అన్న నానుడిని అనుసరించి కళాకారులు ప్రజల ఆనందం కోసం మానసిక ఉల్లాసం కోసం తమ కళల్ని ప్రదర్శిస్తారని అన్నారు.అలా అభినయాన్ని తమ ప్రవృత్తిగా స్వీకరించి గత యాభై ఏళ్లుగా సరస్వతీ కళా సమితి ద్వారా పౌరాణిక జానపద చారిత్రక నాటకాలను పెబ్బేరు కళాకారులు ప్రదర్శించడం అభినందనీయమని శంకర్ గౌడ్ కొనియాడారు.ఉగాది నాడు కళాకారులను ప్రోత్సహించి గౌరవించే సంప్రదాయం అనాదిగా వస్తున్నదని దాన్ని తమ కళా వేదిక ద్వారా కొనసాగిస్తున్నామని శంకర్ గౌడ్ తెలిపారు. ఆనాటి నుంచి నేటి వరకు రంగస్థల కళకు సేవలందిస్తున్న జిల్లా కళాకారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎల్.ఉమామహేశ్వర్, సర్వారెడ్డి,పెద్దికొట్ల కళా సమితి సూగూరు వ్యవస్థాపక అధ్యక్షుడైన సితార వెంకటేశ్వర్లు,మొగలాజి ,రామచంద్రజి, చిట్టిబాబు,కతలయ్య,విజేయుడు, కోటేశ్వర్,తదితరులను రావుల చంద్రశేఖర్ రెడ్డి పంపిన నూతన సంవత్సర ఉగాది పంచాంగ పుస్తకాలను, శంకర్ గౌడ్ జ్ఞాపికలతో సన్మానించారు.ఈనాటి కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్,రాములు,గోవర్ధన్ చారి,శ్రీనివాస్, నరేశ్ మున్నగువారు పాల్గొన్నారు.

# పోలీసు క్రీడాకారులు క్రమశిక్షణకు మారుపేరు

## డీఐజీ ఎల్.ఎస్. చౌహన్
## జోగులాంబ జోన్-VII
## క్రీడాకారులకు ఘనంగా సన్మానం




ఎవనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :పోలీసు విధి నిర్వహణలో ఎంత ఒత్తిడి ఉన్నప్పటికీ, క్రీడల్లో రాణించి జోన్ స్థాయికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం అభినందనీయమని జోగులాంబ జోన్-VII డీఐజీ ఎల్.ఎస్. చౌహన్ కొనియాడారు. మంగళవారం జోగులాంబ జోన్-VII డీఐజీ కార్యాలయం మహబూబ్ నగర్ లో జోన్ VII పరిధికి చెందిన 5 జిల్లాల పోలీసు క్రీడాకారులు ఇటీవల సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ వేదికగా ఫిబ్రవరి 16 నుండి 21 వరకు నిర్వహించిన '4వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -2026 లో జోగులాంబ జోన్,-7 పోలీసు క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచి మొత్తం 40 పతకాలు (బంగారు-14 రజతం-10 కాంస్యం) పతకాలు సాధించి జోగులాంబ జోన్ కు గర్వకారణంగా నిలిచిన పోలీసు క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జోగులాంబ జోన్ కు గర్వకారణంగా నిలిచిన విజేతలను, జోగులాంబ జోన్ -7 క్రీడల నోడల్ అధికారి వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, నారాయణపేట్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి,ను టీమ్స్ ఇంచార్జులు అయిన వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ,వనపర్తి సీఐ, సుగంధ రత్నం రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, జగన్, విజేతలను జోగులాంబ జూన్ -7 డిఐజి కార్యాలయంలో జూన్ 7 డిఐజి ఎల్ ఎస్, చౌహన్ ప్రత్యేకంగా అభినందించి, వారికి క్రీడాకారులకు పతకాలు,ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ, బాలాజీ, వనపర్తి సీఐ, సుగంధ రత్నం,,రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, జగన్ మరియు ఇతర పోలీసు అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి కోటి రూపాయల దోపిడీ ఘటన

## కళ్లల్లో కారం చల్లి దోచుకున్న దుండగులు
## వివరాల ఆధారంగా రంగంలోకి పోలీసులు

హైదరాబాద్,మార్చి17 : హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతంలో భారీ దోపిడీ కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దుండగులను పట్టుకునేందుకు బృందాలు రంగంలోకి దిగాయి. సోమవారం రాత్రి సుమారు 9:40 గంటల సమయంలో జరిగిన ఈ ఘటనలో స్కూటీపై డబ్బులు తరలిస్తున్న ఇద్దరిపై దుండగులు దాడి చేసి కోటి రూపాయల నగదును దోచుకెళ్లారు. ఈ సంఘటన కూకట్‌పల్లి పిలర్ నెంబర్ 825 సమీపంలో, ఏసీపీ కార్యాలయం పక్కనే జరగడం మరింత సంచలనంగా మారింది. పోలీసుల వివరాల ప్రకారం మహ్మద్ ఖుస్రూ (42), మహ్మద్ అజీముద్దీన్ (38) అనే ఇద్దరు వ్యక్తులు స్కూటీపై కోటి రూపాయల నగదును తరలిస్తున్నారు.

## మరోమారు భగ్గుమన్న పసిడి ధర

### సగటున పది గ్రాములపై 1200 పెరుగుదల

న్యూఢిల్లీ,మార్చి17: గత కొంతకాలంగా తగ్గుతూ వస్తున్న పసిడి ధరలు మంగళవారం ఒక్కసారిగా భగ్గుమన్నాయి. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.1200ల మేర పెరిగింది. వెండి ధర కూడా సగటున రూ.5 వేల మేర ఎగబాకింది. ధరలు దిగివచ్చినప్పుడు వందల్లో దిగుతూ..పెరిగితే వేలల్లో పెరగడం గమనార్హం. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,58,620లకు ఎగబాకింది. నిన్నటి ముగింపుతో పోలిస్తే రూ.1200ల మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.1100ల మేర పెరిగి రూ.1,45,400కు చేరుకుంది. నగరంలో వెండి ధర రూ.4 వేల మేర పెరిగింది. కిలో వెండి ప్రస్తుతం రూ.2.8 లక్షలు పలుకుతోంది. ఇక చెన్నైలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ.1,59,820గా ఉంది. ఢిల్లీలో రూ.1,58,770 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో 10 గ్రాముల 24 క్యారెట్ పసిడి ధర రూ.1,58,620గా ఉంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర చెన్నైలో రూ.1,46,500గా, ఢిల్లీలో రూ.1,45,550గా ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో రూ.1,45,400గా ఉంది. చెన్నైలో కిలో వెండి రూ.2.8 లక్షలకు చేరుకోగా ఇతర ప్రధాన నగరాల్లో రూ.2.75 లక్షల వద్ద కొనసాగుతోంది.

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

### విద్యాసంస్థలపై ప్రత్యేక నిఘా ఉంచాలి

### శాఖల మధ్య సమన్వయం అవసరం




వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లాలోని విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి పూర్తిగా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డితో కలిసి ఎన్‌కార్డ్ నార్కోటిక్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కళాశాలలు మరియు నిర్మాణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలల స్థాయిలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి నెల చివరి రోజున నిర్వహించే సివిల్ రైట్స్ డే సందర్భంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో విద్యాశాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖలు పోలీసు శాఖతో సమన్వయంతో పాల్గొనాలని సూచించారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ నార్కోటిక్స్ కమిటీలను యాక్టివేట్ చేయాలని పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులను జిల్లా వ్యాప్తంగా కల్లు దుకాణాలలో మైనర్లకు కల్లు విక్రయం జరగకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన విషయంపై విచారించారు. దీనికి సంబంధించి అన్ని దుకాణాలను తనిఖీ చేసి, మైనర్లకు విక్రయం జరగకుండా చర్యలు తీసుకున్నామని, ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేయించామని అధికారులు తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సమాజాన్ని కాపాడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా జూన్ 1న ప్రతి మండలంలో నాలుగు గ్రామాలలో డ్రగ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ రోజున మొత్తం 15 మంది డీఎస్పీలు జిల్లాకు వచ్చి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారని, గ్రామాల వివరాలను ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్, డీఈవో అబ్దుల్ ఘని, సంక్షేమ అధికారిని సుధారాణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతే లక్ష్యం

### మౌలిక వసతులపై నివేదిక ఇవ్వండి

### ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారులపై రోడ్డు ప్రమాదాలు నివారించడానికి చేపట్టాల్సిన మౌలిక వసతులను గుర్తించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆర్అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో పోలీసు, జాతీయ రహదారుల విభాగం, మున్సిపాలిటీ, పీఆర్ తదితర శాఖల అధికారులతో రహదారి భద్రత జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గత కమిటి సమావేశంలో కమిటి దృష్టికి వచ్చిన అంశాలు ఇచ్చిన ఆదేశాలు ఎంతవరకు అమలు అయ్యాయో అధికారులను ప్రశ్నించారు. జాతీయ రహదారి పై గుర్తించిన బ్లాక్ స్పాట్ ప్రాంతాలు వెల్టూర్ జంక్షన్, మదర్ థెరిసా జంక్షన్, పాలెం బ్రిడ్జి, పెబ్బేర్ బైపాస్ రోడ్డు, విలియంకొండ, రంగాపూర్ తదితర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన చర్యల పై ఇచ్చిన సూచనలు ఎంతవరకు పూర్తి చేశారని జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. అందుకు వారు సమాధానం ఇస్తూ జిల్లా కమిటీ సూచనల మార్కు బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయడం, హైమాస్క్ లైట్లు, బ్లింకింగ్ లైట్లు, రంబుల్ స్ట్రిప్ ఏర్పాట్లు చేయడం జరిగిందని కమిటీ దృష్టికి తెచ్చారు. విలియంకొండ వద్ద అనధికారిక యు టర్న్ ను మూసివేయడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారుల పనితీరును అభినందించారు. అన్ని చర్యలు చేపట్టినప్పటికీ ప్రమాదాలు జరుగుతున్నాయని వాటికి గల సూక్ష్మ కారణాలను అన్వేషించాలని ఇంజనీర్లను సూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారించే క్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న భద్రత పరమైన అంశాలపై మరింతగా దృష్టి సారించాలని ఆదేశించారు. అవసరమైన చోట అండర్ పాస్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని, అనవసరపు యు టర్న్ లను తగ్గించాలని సూచించారు. అదేవిధంగా జాతీయ రహదారులపై రాంగ్ రూట్లో వచ్చే వారిని కట్టడి చేయాలని సూచించారు. వనపర్తి పట్టణంలో అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో వెళ్లే ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్ల పై ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు సంబంధిత పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి చేపట్టాల్సిన చర్యల పై కమిటీకి ప్రతిపాదనలు సిఫారసు చేయాలని సూచించారు. ప్రస్తుతం పోలీస్ అధికారులు సిఫారసు చేస్తున్న ప్రతిపాదనలను వచ్చే కమిటీ సమావేశం నాటికి పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మదనపూర్ వంతెన పనులను వర్షాకాలము ప్రారంభం అయ్యే నాటికి పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ట్రాఫిక్ రూల్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి జిల్లాలో రవాణా, పోలీసు శాఖ అధికారులు ట్రాఫిక్ రూల్స్ అమలుపై పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అధిక లోడు తో ప్రయాణించే ఆటో రిక్షాలు, బైక్ లపై ముగ్గురు ప్రయాణించే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డి సునీత రెడ్డి సైతం రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన పలు చర్యల పై సూచనలు చేసారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎన్. ఖీమ్యా నాయక్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బీ అధికారి దేశ్యా నాయక్, డి సీ ఆర్ బీ డిఎస్పీ బాలాజీ నాయక్, ఆర్టీవో మమత, ఎస్సై లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు మార్చి 17;విజన్ ఆంధ్ర ప్రతినిధిమంగళవారం: కలెక్టరేట్ ఆవరణలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల) గోదామును జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలోజిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గోదాంలో అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్టింగిషర్లను ఇతర అగ్నిమాపక పరికరాలను తనిఖీ చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన ఈవీఎంల భద్రత విషయంలో అత్యంత పారదర్శకతను పాటిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే గోదాం సీల్ తీయడం జరిగిందని తనిఖీ చేసిన అనంతరం తిరిగి సీల్ వేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ డిప్యూటీ తాహసిల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు పట్టణంలో పబ్లిక్ గార్డెన్ ఏర్పాటు చేయాలి

### సామాజిక విశ్లేషకులు కుమార్ పాద్య



ములుగు మార్చి 17(;విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగులో జనాభా శాతం దినదినం పెరగడంతో పాటుగా అన్ని రకాల వర్తక,వ్యాపారాలతో పాటుగా కొత్త కొత్త గృహ నిర్మాణాలు ఏర్పాటు అవుతున్నాయి. జిల్లా కేంద్రం యందు అధిక సంఖ్యలో ప్రతి సంవత్సరం పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు దాదాపుగా అన్ని శాఖలను కలిపి 1000 మంది విశ్రాంత ఉద్యోగులతో పాటుగా అన్ని శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు ఉన్నారని వారితో పాటుగా ప్రతి ఉదయం వాకింగ్ చేసే వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చిన్నపిల్లలు,యువకులు సెలవు దినాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో గడుపుదాం అంటే పబ్లిక్ గార్డెన్ లాంటి ప్రదేశం ఉంటే బాగుంటుందని,శారీరిక శ్రమతో పాటుగా స్వచ్ఛమైన గాలి,ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ఉపయోగపడతాయని స్వచ్ఛమైన వాతావరణం లాంటి పరిస్థితులు ఏర్పడతాయని ఆ దిశగా అధికారులు,ప్రజాప్రతినిధులు చొరవ చూపి తక్షణమే ములుగు జిల్లా కేంద్రం యందు పబ్లిక్ గార్డెన్ తో పాటుగా మినీ స్టేడియం , యోగ సెంటర్ ఏర్పాటు చేయాలని సామాజిక విశ్లేషకుడు కుమార్ పాద్య ఒక ప్రకటనలో కోరారు.

## సమస్యలు పరిష్కరించాలని కోరుతూ...

## మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆశావర్కర్ల నిరసన

### జిల్లాలోని ఆశావర్కర్ల సమస్యలను తప్పకుండా పరిష్కారం చేస్తాం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



మల్కాజిగిరి, మార్చి 17,(విజన్ ఆంధ్ర): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆశావర్కర్ల సమస్యలను తప్పకుండా పరిశీలించి వారి కి పరిష్కారం అందిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో నిరసన వ్యక్తం చేశారు. అనంతరంతమ సమస్యల, డిమాండ్ లను తెలియజేస్తూ దరఖాస్తును అదనపు కలెక్టర్ కు అందజేసారు. ఈ సందర్భంగా నిరసన తెలుపుతున్న ఆశావర్కర్ల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కరించే సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని అన్నారు. జిల్లాలో పరిష్కారం కాని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి ప్రత్యేక చొరవతో పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారితో మీ సమస్యలను చర్చించి నియమ నిబంధనల అనుగుణంగా పరిష్కరి స్తామని తెలిపారు. మీరు ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని తను తప్పకుండా మీ సమస్యలను పరిష్కరిస్తానని అదనపు కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ సానుకూ లంగా స్పందించారని ఆశా వర్కర్లు సంతోషం వ్యక్తం చేశారు.

## అంగన్వాడి కేంద్రంలో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

### మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా



ఖమ్మం బ్యూరో మార్చి 17( విజన్ ఆంధ్ర)వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ మీటర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మంగళవారం వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి కి విద్యుత్ శాఖ డీఈ రమేష్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం అభివృద్ధికి కౌన్సిలర్ వరలక్ష్మి కృషి చేస్తున్నారు. ఇటీవల ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా వార్డులో పర్యటించిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ దృష్టికి కౌన్సిలర్ వరలక్ష్మి అంగన్వాడి కేంద్ర సమస్యలను వివరించారు. అందులో భాగంగా ఈరోజు అధికారులు అంగన్వాడి కేంద్రానికి కావలసిన విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లకు సంబంధించిన వస్తువులను తీసుకురావడం జరిగిందని ఆమె అన్నారు, అంగన్వాడి కేంద్రం పావురంలో శుభ్రత అవసరమని పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని చైర్ పర్సన్ చంద్రకళ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణా, ఉంద్రు శ్యామ్ బాబు ,మాజీ కౌన్సిలర్ గూగులోత్ లక్ష్మీబాయి, పొదిలి హరినాథ్ తేజ వత్ నాగేశ్వరావు, గుగులోత్ విజయ్, తాడి రాజు, పృధ్వి, లైన్ ఇన్స్పెక్టర్ జార్జి తదితరులు పాల్గొన్నారు.

## అహ్మద్‌గూడ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వద్ద పొదుపు సంఘాల సమావేశం

### మహిళల ఆర్థికాభివృద్ధికి పొదుపు సంఘాలు ఎంతో దోహదం : ప్రాజెక్ట్ ఆఫీసర్ నిరుపమ




మల్కాజిగిరి, మార్చి 17,(విజన్ ఆంధ్ర): ుఅహ్మద్ గూడ డబుల్ బెడ్రూమ్ కాలనీలో లబ్ధిదారుల కోసం ప్రత్యేకంగా పొదుపు సంఘాల (సెల్ఫ్ హల్ప్ (గ్రూప్స్) ఏర్పాటు, అవగా హన సమావేశం మంగళ వారం 17 బ్లాక్ లో నిర్వహించారు. మానవ హక్కుల కమిషన్ కీసర మండల అధ్యక్షురాలు ఎన్. అనురాధ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీఓ) నిరుపమ, గౌరవ అతిథులుగా ుదమ్మాయిగూడ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత, ుకాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అగ్రికల్చరల్ డైరెక్టర్ ఈ. శ్వేత,ుసర్కిల్ ఆఫీసర్లు పుష్ప,లక్ష్మి,అహ్మద్‌గూడ డబుల్ బెడ్రూమ్ ఫేజ్-2 ప్రెసిడెంట్ రజినితో పాటుగా పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి పొదుపు సంఘాలు ఎంతో దోహదం : ప్రాజెక్ట్ ఆఫీసర్ నిరుపమడబుల్ బెడ్రూమ్ ఇళ్లలోని మహిళల ఆర్థికాభివృద్ధికి పొదుపు సంఘాలు ఎంతో దోహదపడతాయని ప్రాజెక్ట్ ఆఫీసర్ నిరుపమ అన్నారు. కాలనీలోని మహిళల నుండి పొదుపు సంఘాల ఏర్పాటుకు తక్షణమే దరఖాస్తులు స్వీకరించ నున్నట్లు ఆమె తెలిపారు. ఈ దరఖాస్తుల పరిశీలన, సంఘాల ఏర్పాటు ప్రక్రియను 'ఫాస్ట్ ట్రాక్' పద్ధతిలో త్వరి తగతిన పూర్తి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ుకార్యక్రమ నిర్వాహకురాలు ఎన్. అనురాధ మాట్లాడు తూ, కాలనీ మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి అధికారుల సహకారం అందించాలని కోరారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు వీడియో కాన్ఫ రెన్స్ ధ్వారా సలహాలు



జన్నారం, మార్చ్ 17 (విజన్ ఆంధ్ర) : రైతులకు జాతీయ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిం చేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతీయ ప్రకృతి వ్యవ సాయ మిషిన్ రైతు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారంరోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలకేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషిన్ కు ఎన్నుకోబడిన ధర్మారం, లిం గయ్యపల్లె, చింత లపల్లె, గ్రామాలకు చెందిన 125 మంది రైతులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రకృతి వ్యవసా యంపై సూచనలు, సలహాలు చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గమ్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిణి మల్యాల త్రి సంధ్య ల చేతుల మీదుగా రైతులకు (బ్యాగ్, క్యా లెండర్, పెన్, నోట్ బుక్, డైరీ, టోపీ )లతో కూడిన కిట్ లతో పాటు ఐడి కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు దివ్య, అక్రమ్, లింగయ్య పల్లి గ్రామ సర్పంచ్ కొత్త పల్లి వనిత శ్రీనివాస్, చింతలపల్లి గ్రామ సర్పంచ్ పంజాల సురేష్, లింగయ్య పల్లి గ్రామ ఉపసర్పంచ్ పిండి నరేష్, ధర్మారం గ్రామ ఉపసర్పంచ్ మహేం దర్, కృషి సఖీలు జక్కుల రజిత, గోగు అంజలి తో పాటు రైతులు పాల్గొన్నారు

## లకుడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 17 మార్చి సిద్దిపేట జిల్లా కేంద్రంలో గలకుకునూరు పల్లి మండలం లకుడారం గ్రామం రాజీవ్ రహదారి రోడ్ వెంబడి గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. నిన్నటి నుండి ఒంటి పూట బడి ఉదయం 7.30 కి విద్యార్థులు ఏమి తినకుండా వస్తున్నారని 10.30 సమయం లో అన్నం, కూర, సాంబార్ తో భోజనం పెట్టినట్లు ప్రిన్సిపల్ కలెక్టర్ కి తెలిపారు. 10 తరగతి గదిలోకి వెళ్ళి రేపు హిందీ పరీక్ష కావున క్లుప్తంగా చదివి అర్థం చేసుకుని రాయాలని మిగతా పరీక్షలు సైతం బాగా రాయాలని ఈ సమయం వృధా చేయకూడదని తెలిపారు. 9 వ తరగతికి వెళ్ళి ఉదయం ఏంతిన్నారని,వార్షికపరీక్షలుఎప్పటినుండి అని ఆరా తియ్యగా సాంబారు తో అన్నం తిన్నామని, ఏప్రిల్ 10 వ తేదీ నుండి పరీక్షలు అని విద్యార్థులు కలెక్టర్ కి తెలిపారు. సమయం వృధా చేయకూడదని ఒక లక్ష్యం పెట్టుకొని చదవాలని సూచించారు. అన్నం, సాంబారు తో మాత్రమే పెట్టీ సాంబారు, కూర పెట్టామని తెలిపినందుకు ప్రిన్సిపల్ పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం విషయం లో అబద్ధం చెబుతూ ఇష్టానుసారంగావ్యవహరిస్తే సహించేది లేదని మళ్ళీ పునరావృతం ఐతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## చిన్నారి మృతదేహంతో బంధువుల రాస్తారోకో

విజయవాడ: బాపులపాడు మండలం వీరవల్లీ వద్ద సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించిన మూడేళ్ల చిన్నారి మృతి చెందిన ఘటన లో తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బంధువులు , గ్రామస్తులు ఆందోళనకు దిగారు. ఘటన స్థలం వద్ద చిన్నారి మృతదేహాన్ని వుంచి ఆందోళన చేసారు. చిన్నారి మృతికి కారణమైన లారీ డ్రైవర్, ,లారీ యాజమాన్ని తక్షణమే అరెస్ట్ చేయాలని రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో చేసారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థి కుటుంబానికి ఉపాధ్యాయులచేయూత



నారాయణపేట, మార్చ్ 17 ( విజన్ ఆంధ్ర) నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అనురాధ అనే విద్యార్థి గత కొంతకాలంగా అనారోగ్యానికి గురి కావడంతో స్పందించిన జాజాపూర్ ఉపాధ్యాయులు రూ. 18 వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం బాధితురాలుకుటుంబసభ్యులకు అందజేశారు. విద్యార్థిని అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లో చికిత్స పొందుతుండగా ఉపాధ్యాయ బృందం నారాయణపేట మండలం అప్పంపల్లి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పిఆర్థికసాయంఅందజేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎం భారతి మాట్లాడుతూ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ప్రతాప్ భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ రఘురాం రెడ్డి మంగళ శశిరేఖ నిర్మల శ్రీదేవి శిరీష శ్రీ సాయి కృష్ణ మాణిక్యప్ప వెంకటేష్ నితిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు –పేట ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



నారాయణపేట ప్రతినిధి మార్చ్ 17(విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రంలో యువత మరియు వాహనదారులు రాష్ డ్రైవింగ్ (మితిమీరిన వేగం)తో వాహనాలు నడపడం, ద్విచక్ర వాహనాలకు అధిక శబ్దం వచ్చేలా మార్పులు చేసిన సైలెన్సర్లు ఉపయోగించడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య హెచ్చరించారు.మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తాలో యువతకు, వాహనదారులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాష్ డ్రైవింగ్ వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టం కలిగించవచ్చని అన్నారు. ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా యువత వేగ పరిమితులు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని కోరారు.అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు అమర్చడం చట్ట విరుద్ధమని, ఇటువంటి వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకుని జరిమానాలు విధిస్తామని తెలిపారు. అలాగే హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు.తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని, వారు రాష్ డ్రైవింగ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, నియమాలు పాటించడం ద్వారా మాత్రమే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని ఎస్ఐ పేర్కొన్నారు.

# రంజాన్ తోఫా పంపిణీ చేసిన డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి




మహబూబ్ నగర్ రూరల్ మార్చి 17 విజన్ ఆంధ్ర మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని మసీదు ఇమాం, మౌజాంలకు ఈద్ తోఫా (గిఫ్ట్) ను డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు.భగీరథ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఈ పవిత్ర రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో చేసే ఉపవాస దీక్షలు ప్రార్ధనలు భగవంతుడు నెరవేర్చాలని అన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలు జరుపుకోవాలి ఆకాంక్షించారు. ఇమాంలు, మౌజాంలు రోజుకి 5 పుటలు చేసే నమాజును అందరు గౌరవం ఇస్తారని అన్నారు. ఎల్లప్పుడు అండగా నిలిచి సంక్షేమానికి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టాక్కీఉద్దీన్, కార్పొరేటర్లు, అన్వర్ భాయ్,మెసి,ఉమర్,మోసిన్,రఫీక్ పటేల్,జాకీ భాయ్, మస్జిద్ల సదర్సలు,మౌళనలు,కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు, మత పెద్దలు,కాంగ్రెస్ నాయకులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ, మౌలిక వసతుల కల్పనకు జన గణన అవసరం

## – జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 17 విజన్ ఆంధ్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు,మౌలిక వసతులు,ప్రణాళిక ల రూపకల్పనలో జనాభా గణన ఉపయోగ పడుతుందని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో చార్జి అధికారులకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నిర్వహిస్తున్న తొలి జనగణన అని, 2011 జనాభా గణన తర్వాత 2021 లో నిర్వహించ వలసిన ఈ ప్రక్రియ కోవిడ్ కారణంగా ఆలస్యంగా జనాభా గణన 2027 లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలలో జనాభా పరంగా,పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, తెలిపారు.జన గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్‌లిస్టింగ్,హౌస్ ఎన్యూమరేషన్), గృహాల గణన, తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుందని, రెండవ దశలో జన గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించబడుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని అన్నారు.ఈ సంవత్సరం జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అంటే ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా మరియు గృహాల గణనలో ఇంటి నిర్మాణం (కచ్చా పక్కా,తదితర,) ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్ ఫోన్ , కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు.జనాభా లెక్కలు సేకరించడం ఒక ముఖ్యమైన బాధ్యతతో పాటు సవాలుతో కూడుకున్న పని అని ఆమె పేర్కొన్నారు. అందుకు అధికారులు శిక్షణ లో తెలియచేసే ప్రతి విషయాన్ని అవగాహన చేసుకోవాలని,ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారుప్రతి ఇంటిని, ప్రతి వ్యక్తిని తప్పకుండా గణనలో చేర్చాలని అధికారులకు ఆమె ఆదేశించారు. ఇతర ప్రాంతాల నుండి ఉపాధి కోసం వచ్చిన వలస కూలీలను కూడా గణనలో చేర్చి వారి వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో కొన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ముందస్తుగా సిద్ధంగా ఉండాలని, పైస్థాయి అధికారులతో నిరంతర సంప్రదింపులు కొనసాగిస్తూ సమస్యలను పరిష్కరించుకుని జనగణనను విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ కార్యాలయం ఏ.డి.రాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను సి.ఎం.ఎం.ఎస్ పోర్టల్ ద్వారా హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ చేయడం ,స్వయంగా చేయడం శిక్షణ లో వివరించారుజిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జన గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో జడ్.పి. సి.ఇ.ఓ,ఇంచార్జి డి.పి.ఓ వెంకట రెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్,జిల్లా మాస్టర్ ట్రైనర్ బాలు యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# నేడు షబే ఖదర్ వేడుకలను విజయవంతం చేయండి

మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 17 విజన్ ఆంధ్ర పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం పాత ఈద్గా సమీపంలోని మస్జిద్ బా ఆలే మజ్బూర్ ఆవరణంలో బుధవారం రాత్రి 9 గంటలకు జరిగే జల్సాయే షబే ఖదర్ వేడుకలను విజయవంతం చేయాలని బజ్మే అంజుమనే ఖాద్రీయ కాజ్మియా జిల్లా అధ్యక్షులు జహంగీర్ పాష ఖాద్రీ, మజీద్ కమిటీ అధ్యక్షులు గౌస్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలిపారు. వేడుకల్లో హైదరాబాద్ కు చెందిన షహోజాదే గౌసే ఆజమ్ సయ్యద్ ఆలే మహ్మద్ షబ్బర్ పాష ముఖ్య అతిథిగా హాజరై ధార్మిక ప్రసంగం చేస్తారని తెలిపారు. అదే విధంగా కొత్తకోటకు చెందిన మౌలానా అబిద్ హుస్సేన్ కూడా ప్రసంగిస్తారని తెలిపారు. వేడుకల్లో పాల్గొనే వారి కోసం ఇఫ్తార్ విందు, భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో మతపెద్దల ప్రసంగాలను వీక్షించడానికి ప్రత్యేక ఎల్సీడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



# ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




కొత్తగూడెం బ్యూరో మార్చి 18(విజన్ ఆంధ్ర)ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి పిలుపునిచ్చారు. రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణ కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోస్టర్ మేళ పోటీలను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు, అలాగే నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో జీవిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉంటే ఇలాంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. జీవితంలో లక్ష్యాన్ని ఏర్పరచుకుని గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన 84 మంది విద్యార్థులు ఈ పోస్టర్ మేళలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు మేనేజర్ సత్య కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో ఎయిడ్స్ కేసులు కొన్ని చోట్ల నమోదవుతున్నాయని, వాటి నివారణకు ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు.పోటీల్లో విజేతలుగా జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల భద్రాచలంకు చెందిన ఏ. సాగరిక మొదటి బహుమతి, చర్ల జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన ఎం. షర్మిల ద్వితీయ బహుమతి, పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాబు క్యాంప్‌కు చెందిన ఏ. ప్రీతం తృతీయ బహుమతి సాధించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్.కే. సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# మాధకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

## డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా. పాల్గొన్న కరీంనగర్ సీపీ, ఆర్డీఓ.




కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 17 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో మాధకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమిష్టి కృషితో డ్రగ్స్ రహిత గా తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ... పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో మాధకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కాన్షియస్ నెస్ క్లబ్బులు చురుగ్గా పనిచేసే విధంగా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని పలు సంక్షేమ శాఖ అధికారులను కూడా డ్రగ్స్ నివారణ కార్యక్రమాల్లో, సమావేశాలు భాగస్వాములను తెలిపారు. యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రగతి ప్రణాళికలను డ్రగ్స్ నిర్మూలన ఒక ముఖ్యమైన అంశమని తెలిపారు. అందుకు తగిన రీతిలో కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలోని యాంటీ డ్రగ్ కమిటీలు చురుగ్గా పనిచేస్తున్నాయని తెలిపారు. వివిధ విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని అన్నారు. ప్రజా రవాణా ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్స్ నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిషేధిత ఇంజక్షన్లు, టాబ్లెట్లు వినియోగించినా, సరఫరా చేసిన బాధ్యులపై క్రిమినల్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. జిల్లాలో గత రెండు నెలల్లో డ్రగ్ సంబంధిత కేసులు 3 నమోదు కాగా ఆరుగురిని అరెస్టు చేశారు. 578 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, నెంబర్లు రాజేంద్రప్రసాద్, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళన నిర్వహణ కోసం కమిటీ ఏర్పాటు

కరీంనగర్,(విజన్ ఆంధ్ర) మార్చ్ 17.సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ లో హిందూ సమ్మేళనం నిర్వహించడానికి కమిటీని ఏర్పాటు చేశారు.శ్రీ యజ్ఞవరాహస్వామి హిందూసమ్మేలనసమితి గాఈ కమిటీ కి ఈ సందర్భంగా నామకరణం చేశారు. పుర ప్రముఖులు చందాసుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. కమిటీ కి అధ్యక్షులుగా చొల్లేటి రమేష్ ,కార్యదర్శి గాబూట్ల పవన్ కుమార్ , కోశాధికారిగా గంద్ర సత్యనారాయణమహిళా ప్రముఖులుగా బండపల్లి ఉదయ తదితరులను ఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విభాగ్ సహవ్యవస్థాప్రముఖ్ దావులూరి మురళీధర్ మాట్లాడుతూ హిందూ సమ్మేళన ఆవశ్యకత , ఎందుకు నిర్వహించుకోవాలనే విషయంపైన అవగాహన కల్పించారు చొల్లేటి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బస్తీ ప్రముఖ్ కూనాడి రాంరెడ్డి ,మండల కార్యవాహ మాదాసు విక్రమ్ , మండలవ్యవస్థాప్రముఖ్ తాడెంఐలయ్య , శాఖా కార్యవాహ ఎం లక్ష్మీనారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులుఈనెల25వరకురైతు భరోసాకుదరఖాస్తులుచేసుకోండి

ఊట్కూర్, మార్చి 17 ( విజన్ ఆంధ్ర) రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా పథకానికి రైతులు ఈనెల 25 వరకు దరఖాస్తులుచేసుకోవాలని ఊట్కూర్ మండలవ్యవసాయ శాఖ అధికారి గణేష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు.ఈ ఏడాది 2026 ఫిబ్రవరి 28వలోపునూతన పట్టాదారుపాస్ బుక్ వచ్చిన రైతులు, గతంలో పట్టాదారు పాస్ బుక్ కలిగి, రైతు భరోసారాని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీల లోని రైతులు ఈ నెల 25 వరకు రైతువేదికలవద్ద వ్యవసాయ విస్తరణ అధికారులు వద్ద దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ బ్యాంక్ ఖాతాలు అప్ డేట్ చేసుకొనేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందన్నారు. రైతు భరోసా దరఖాస్తు తో పాటు ఆధార్, పట్టాదార్ పాస్ బుక్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్సులతోపాటు మొబైల్ నెంబర్ లను సమర్పించాలని సూచించారు.

# జీవితబీమాచేయించండి.. ధీమాగాజీవించండి



నారాయణపేట, మార్చి 17 (విజన్ ఆంధ్ర) ప్రతి ఒక్కరూ జీవిత బీమా చేయించి ధీమాగా దీవించాలని ఎస్బిఐ సీనియర్ డివిజన్ మేనేజర్ సంధ్యారాణి అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో శాటిలైట్ ఆఫీస్ బడ్జెట్ పాలసీ విజయవంతం కావడంతో ఎస్బిఐ బ్యాంకు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట శాటిలైట్ ఆఫీస్ బడ్జెట్ 4800 పాలసీలు ఈ బడ్జెట్ లో విజయవంతం చేయడం అభినందనీయమనిఅన్నారు. ఎల్ఐసి కి మాత్రమేకేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఉంటుందని ఏజెంట్లు ప్రతి గ్రామంలో అందరికీ బీమా పాలసీ ఇంటింటికి తిరిగి చేయించాలనిసూచించారు. ఈ ఏడాది పాలసీలు విజయవంతం చేయడంతో బ్యాంకు సిబ్బందిని అభినందించారు. ఎస్బిఐ బ్యాంకు ద్వారా ఏజెంట్లు ప్రజలకు బీమా పాలసీలపై చేపట్టే విధానం వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రమేష్,మార్కెటింగ్ మేనేజర్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ సంగమేశ్వర్, విరేశ లింగం ఆత్మకూరు ఎస్ ఓ మేనేజర్ నారాయణపేట బ్రాంచ్ మేనేజర్ రమేష్,మహబూబ్ నగర్ బ్రాంచ్ మేనేజర్ మధు కుమార్, ఏబీఎం కృష్ణ ప్రసాద్ ,డివిజినల్ నాయకులు కాశీనాథ్.లాలప్ప మహబూబ్ నగర్ ప్రెసిడెంట్ బసిరెడ్డి సీనియర్ ఏజెంట్లు ఆనంద్,లక్ష్మణ్ నసీర్ చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# బీటీరోడ్డుబ్రిడ్జిపనులు ప్రారంభించాలనిమంత్రికివినతి





ఊట్కూర్, మార్చి 17 ( విజన్ ఆంధ్ర) ఊట్కూర్ మండల పరిధిలోని మల్లేపల్లి బీటీ రోడ్డు,బ్రిడ్జిపనులు త్వరగా ప్రారంభించాలని రాష్ట్ర పాడి పరిశ్రమల మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటిశ్రీహరిని మంత్రి క్వార్టర్స్ లో మల్లేపల్లి సర్పంచ్ కథలప్ప ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంగళవారం కలిసి వినతిపత్రంసమర్పించారు. ఈ సందర్భంగా మల్లేపల్లి సర్పంచ్ కథలప్ప మాట్లాడుతూ గత ఏడాది వర్షాకాలం భారీ వర్షాల కారణంగా రాకపోకలు స్తంభించుకోవడంతో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లగా బీటీ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి రూ. 2 కోట్లనిధులుమంజూరు చేసినట్లు తెలిపారు. నారాయణపేట –మక్తల్ ఆర్ అండ్ బి రహదారి నుండి మల్లేపల్లి నాగిరెడ్డిపల్లి గ్రామం వరకు బిటి రోడ్డు బ్రిడ్జి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు కాగా పనులు ప్రారంభించాలని మంత్రిని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. మల్లేపల్లి మక్తల్ మండల పరిధిలోని సోమేశ్వర్ బండ గ్రామాలకు ప్రజలు విద్యార్థుల సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రికివిజ్ఞప్తిచేసినట్లుతెలిపారు. అందుకు మంత్రి వాకిటి శ్రీహరి సానుకూలంగా స్పందించి బీటి రోడ్డు బ్రిడ్జి పనులు త్వరలో ప్రారంభిస్తానని, ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించేందుకు హామీ ఇచ్చినట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు , మల్లికార్జున్, ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి పత్రం




ఖమ్మం మార్చి 17 (విజన్ ఆంధ్ర) ఈ నెల 11వ తేదీన ప్రభుత్వం వెలుగుమట్ల భూదాన భూమిలో 311 మందికి ఇంటి స్థలాన్ని కేటాయించింది. త్వరలో వారికి ఇందిరమ్మ ఇండ్లను కూడా కేటాయిస్తామని మంత్రులు ఆ సందర్భంగా చెప్పారు. ఆ విధంగా ప్రభుత్వం ఇచ్చిన 311లో అధిక భాగం అనర్హులే ఉన్నారు. అందువలన ఆ జాబితాలోని వారి పేర్లను తిరిగి విచారణ జరిపి 2018 నుండి ఉంటున్న 400 మంది నిజమైన వారికి కేటాయించాలని కోరుతూ ఈరోజు కలెక్టర్ కార్యాలయం ముందు భూదాన ఇండ్ల స్థలాల సాధన కమిటీ సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీలు ఆధ్వర్యంలో మంది ఇల్లు కూల్చివేయబడిన నిజమైన బాధితులు ధర్నా నిర్వహించారు. ఆ తర్వాత అదనపు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.

## ఉగాది , రంజాన్ పండుగల నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 17 విజన్ ఆంధ్ర ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా శాంతి భద్రతలు భంగం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదేశాల మేరకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, సబ్‌ఇన్స్పెక్టర్ సీనయ్య పోలీస్ సిబ్బంది కలిసి ముఖ్య ప్రాంతాల్లో కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా వన్‌టౌన్ పరిధిలోని క్లాక్ టవర్ చౌరస్తా, మసీదులు, ట్యాంక్ బండ్ ప్రాంతం మరియు ఇతర ముఖ్య కూడళ్ల వద్ద డాగ్ స్క్వాడ్ సహాయంతో అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులపై తనిఖీలు నిర్వహించారు. ప్రజలు పండుగలను ప్రశాంతంగా జరుపుకునే విధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ అప్రమత్తంగా చర్యలు తీసుకుంటోందిఈ సందర్భంగా వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, ఉగాది మరియు రంజాన్ పండుగల నేపథ్యంలో శాంతి భద్రతల దృష్ట్యా ముందస్తుగా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తుందని తెలిపారు.

## కాంగ్రెస్‌లో చిచ్చు పెడుతున్నదే ఎమ్మెల్యే సంజయ్

మంత్రి జీవన్ రెడ్డి చెప్పారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు?, తనను ఎలా కలిసి రమ్మంటారని మండిపడ్డారు. నేను ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. కాంగ్రెస్‌ని వదిలిపెట్టడానికి సంజయ్ కారణం అవుతారు. సంజయ్‌ని ఎవరు ప్రోత్సహిస్తున్నారో అర్థం కావడం లేదు. ఈ సమస్య పరిష్కారం అవుతుందని నేను అనుకోవడం లేదు. కాంగ్రెస్‌లోని మిత్రులు ఈ విషయంలో మాట్లాడు తున్నారు. నాకు కార్యకర్తల అభిప్రాయాలు ముఖ్యం. కాంగ్రెస్ అధిష్టానంది కూడా బాధ్యతే. నేను పార్టీని వీడటంలో సంజయ్‌ది ఒక్కటే పాత్ర కాదు. ఆరు గ్యారంటీల అమల్లో జాప్యం ఉంది.. అసంతృప్తి ప్రజల్లో ఉంది. నేను పార్టీని వీడితే పార్టీ అగుతుందా?, ఒక్కడు పోతే ఆగదు. కాంగ్రెస్లోకి వచ్చిన 10 మంది ఎమ్మెల్యేలను దూరం పెట్టడమే పరిష్కారం. పార్టీ వారిని దూరం పెడుతుందా?. అలా అయితే కాంగ్రెస్లో సమస్యకు పరిష్కార మార్గం వచ్చినట్టే' అని జీవన్ రెడ్డి సూచించారు. సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని స్పీకర్ అంటున్నారని.. కాంగ్రెస్‌లో కలిసి పనిచేయాలని సంజయ్ అంటున్నారన్నారు. తనకు ఆఫర్ ఇవ్వడానికి సంజయ్ ఎవరు? అని.. తాను పార్టీ వీడతానని ఆయనకు చెప్పానా? అని ప్రశ్నించారు. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా? అని.. తమ పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయే అని జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అసెంబ్లీ లాబీల్లో చేసిన వ్యాఖ్యలపై జీవన్ రెడ్డి స్పందించారు. 'జగిత్యాల ఎమ్మెల్యే తనతో కలిసి పనిచేయాలని నాకు ఆఫర్ ఇచ్చారు. అసలు సంజయ్ ఏ పార్టీలో ఉన్నారు.. నన్ను ఎలా కలిసిరమ్మంటున్నారు. స్పీకర్ ఏమో సంజయ్ బీఆర్ఎస్‌లో ఉన్నారని అంటారు.. సంజయ్ ఏమో కాంగ్రెస్‌లో కలిసి పని చేయాలని అంటారు. సంజయ్ ఎవరు నాకు ఆఫర్ ఇవ్వడానికి?. నేను పార్టీ వీడతనాని ఆయనకు చెప్పానా?. వీడాలని కోరుకోవడం లేదని ఎలా అంటారు?. పార్టీ వీడాలనే ఆలోచన రావడానికి కారణం సంజయ్ కాదా?. మా పార్టీలోకి వచ్చి చిచ్చు పెట్టింది సంజయ్. ఏ పార్టీనో ముందు నువ్వు తేల్చి చెప్పు సంజయ్ అంటూ జీవన్ రెడ్డి ప్రశ్నలు కురిపించారు. నువ్వు ఎవరు కలిసి పనిచేయాలని అంటావు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం ఎంత బాధగా ఉంటది?. ఎంత బాధ ఎంత ఇబ్బందిగా ఉంటే పార్టీ వీడాలనే నిర్ణయం తీసుకుంటామో అర్థం చెస్కోవాలి' అని జీవన్ రెడ్డి అన్నారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితం నాది. బలహీన వర్గాల మహిళకు కేటాయించిన చైర్మన్ సీట్ నుంచి అడబిడ్డను దించేశావు. సంజయ్ చదువుకున్న వాడు, చట్టం కూడా తెలుసు. జగిత్యాల అభివృద్ధి కోసం అని 20 నెలలుగా చెబుతున్నారు. యావర్ రోడ్డు విస్తరణ ఏమైంది సంజయ్. యావర్ రోడ్డు విస్తరణ అభివృద్ధిలో భాగం కాదా?. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద మౌళిక సదుపాయాలు అభివృద్ధిలో లేవా?. నేను తీసుకునే ప్రతీ నిర్ణయం రాజ్యాంగ బద్ధంగా ఉంటుంది. రాజ్యాంగాన్ని పాటించని వ్యక్తి నాకు నీతులు చెప్తున్నాడు. నేను కాంగ్రెస్లోనే ఉండాలని అనుకుంటున్నా. కానీ ఉండే పరిస్థితులు తేకపోతే ఏమి చేస్తాం. ఇంట్లో వుడుము వస్తే ఇల్లు ఇడిచి పెడతాం.. అలాగే సంజయ్ ఉడుము లాగా వచ్చి కాంగ్రెస్లో చేరాడు. ప్రజలు ఎవరికి ఏ బాధ్యత ఇస్తే అది నిర్వర్తించాలి. ప్రజలు ఇచ్చిన బాధ్యత నిర్వర్తించకుండా ఉంటే వారు ఆ పదవికి అనర్హుడు' అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.

## అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం

కాబూల్,మార్చి17 : అఫ్గానిస్థాన్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాబుల్‌లోని ఓ ఆస్పత్రిపై పాకిస్థాన్ వైమానిక దాడి చేసిందని.. ఈ దాడిలో 400 మంది ప్రాణాలు కోల్పోయారని తాలిబన్లు ప్రకటించారు. ఈ దాడిలో ఆస్పత్రి పూర్తిగా ధ్వంసమైందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాలిబన్ ప్రభుత్వం తెలిపింది. ఇదిలాఉంటే.. అఫ్గాన్ ప్రభుత్వ ఆరోపణల్ని పాకిస్థాన్ కొట్టిపడేసింది. కాబూల్‌లోని ఏ ఆస్పత్రిని కూడా తాము టార్గెట్ చేసుకోలేదని పేర్కొంది. అఫ్గానిస్థాన్ చెప్పేదాంట్లో నిజాలు లేవంది. ఇదిలావుంటే పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ దేశాల మధ్య ఘర్షణలు మూడో వారానికి చేరుకున్నాయి. ఇరుపక్షాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని.. పాక్ సైనికులు జరిపిన కాల్పుల్లో నలుగురు అఫ్గాన్ సైనికులు చనిపోయినట్లు ఆ దేశాధికారులు చెప్పారు. ఈ ప్రకటన వెలువడిన కొన్ని గంటల్లోనే కాబుల్‌లోని ఆస్పత్రిపై వైమానిక దాడికి పాల్పడినట్లు అఫ్గాన్ ఆరోపించింది.'కాబుల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌పై పాక్ వైమానిక దళం దాడి చేసింది. ఈ దాడిలో భారీ ప్రాణ నష్టం జరిగింది. చాలా మంది గాయపడ్డారు. పాకిస్థాన్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. దీనికి తగిన గుణపాఠం చెబుతాం' అని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు.

# జనసేన వర్సెస్ టీడీపీ

కాకినాడ, మార్చి 17, : పిఠాపురం నియోజకవర్గ శాశ్వత ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ ఉంటారని, ఆయన చేస్తున్న అభివృద్ధే అందుకు నిదర్శనమని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పిఠాపురంలో ఇప్పటికే 60,000 మందితో జనసేన ఒక బలమైన కుటుంబంగా మారిందని, త్వరలోనే లక్ష సభ్యత్వాల మార్కును చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ కేవలం రాష్ట్ర స్థాయి నేత మాత్రమే కాదు, దేశ స్థాయి నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి బాబు కూడా పవన్ కళ్యాణ్ సేవలను కొనియాడుతూ, ఎంపీ వ్యాఖ్యలకు మద్దతు తెలిపారు.జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఠాపురంలో పార్టీ శ్రేణులు పండుగ వాతావరణాన్ని తలపించేలా వేడుకలు నిర్వహించాయి. ఉప్పాడ బస్టాండ్ వద్ద భారీ కేక్ కట్ చేసిన అనంతరం, పిఠాపురం నుండి గొల్లప్రోలు వరకు జనసైనికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గొల్లప్రోలులో అట్టహాసంగా జెండా ఆవిష్కరణ జరిగింది. రాజకీయ వేడుకలతో పాటు సేవా నిరతిని చాటుకుంటూ, పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్ సహా భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.అయితే, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వ్యాఖ్యల వెనుక పిఠాపురం నియోజకవర్గంలో సాగుతున్న అంతర్గత రాజకీయ పోరు కారణమనే చర్చ నడుస్తోంది. ఇటీవల ఒక ప్రభుత్వ కార్యక్రమంలో ఫ్లెక్సీపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో చిన్నదిగా ఉండటంపై టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ అధికారులపై, జనసేన నేతలపై మండిపడ్డారు. ముఖ్యమంత్రికి ప్రాధాన్యత లేని చోట టీడీపీ కార్యకర్తలకు స్థానం ఎక్కడిదని ఆయన ప్రశ్నిస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కూటమి నాయకులు రాష్ట్ర స్థాయిలో కలిసి ఉన్నప్పటికీ, పిఠాపురంలో మాత్రం టీడీపీ, జనసేన నేతల మధ్య 'కోల్డ్ వార్' నడుస్తోందని స్థానికులు చర్చించుకుంటున్నారు. వర్మ అసహనానికి కౌంటర్ గానే ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ "శాశ్వత ఎమ్మెల్యే" వ్యాఖ్యలు చేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.పిఠాపురంలో శుక్రవారం జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ప్రోటోకాల్ వివాదం చెలరేగింది. మున్సిపల్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో చాలా చిన్నదిగా ఉండటంపై మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్రంగా మండిపడ్డారు. అధికారులే కూటమి పార్టీల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కమిషనర్‌ను నిలదీశారు. ఇది కేవలం తనను మాత్రమే కాకుండా, మూడు పార్టీల నాయకులను అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. పిలిచి అవమానించడం తగదని సూచిస్తూ, అధికారుల తీరుకు నిరసనగా ఆయన సమావేశం మధ్యలోనే వెళ్ళిపోయారు. వర్మకు మద్దతుగా టీడీపీ కార్యకర్తలు కూడా అధికారుల వ్యవహారశైలిపై అభ్యంతరం వ్యక్తం చేశారు.పిఠాపురంలో వర్మ బలమైన నాయకుడు. గతంలో ఓసారి పార్టీ టికెట్ రాకపోతే ఆయన ఇండిపెండెంట్గా పోటీ చేసి గెలిచారు. పిఠాపురం నియోజకవర్గాన్ని బలమైన నియోజకవర్గంగా మార్చారు వర్మ. అయితే రాష్ట్ర స్థాయిలో పవన్ కళ్యాణ్ తో టిడిపికి పొత్తు అవసరం. గత అనుభవాల దృష్ట్యా పవన్ కళ్యాణ్ కు ఒక నియోజకవర్గం అవసరం వచ్చింది. అంతకుముందు ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోవడంతో 2024లో జాగ్రత్త పడ్డారు. అలా పిఠాపురం పై దృష్టి పడడంతో వర్మను సైడ్ చేయాల్సి వచ్చింది. బలమైన నాయకుడు కావడంతో ఆయన సాయం తీసుకోవాలని భావించి ప్రాధాన్యమిచ్చారు వర్మకు.. అయితే బలమైన హామీతోనే అప్పట్లో వర్మ పోటీ నుంచి తప్పుకున్నట్లు ప్రచారం ఉంది. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ కార్యరూపం దాల్చలేదు. దీంతో రోజురోజుకు వర్మలో అసహనం పెరుగుతోంది. టిడిపి నాయకత్వం సైతం వర్మ విషయంలో నిస్సహాయతతో ఉంది.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పిఠాపురం నియోజకవర్గం లో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. వర్మ కు ఎటువంటి నామినేటెడ్ పదవి దక్కలేదు. ఆపై పిఠాపురం నియోజకవర్గంలో అధికార పార్టీగా సరైన గౌరవం దక్కడం లేదు. ఈ తరుణంలో పిఠాపురంలో జనసేన వర్సెస్ టిడిపి అన్నట్టు పరిస్థితి మారింది. రాష్ట్రస్థాయిలో పొత్తు ఉండడం.. పవన్ కీలకంగా ఉండడం.. ఆయనకు కాదని వర్మకు పదవి ఇచ్చే అవకాశం లేకపోవడంతో రోజురోజుకు పరిస్థితి శృతిమించుతోంది. అయితే పిఠాపురంలో తనకే కాదు చంద్రబాబుకు కూడా విలువ లేదని చెప్పేందుకే వర్మ అలా చేసి ఉంటారన్న టాక్ కూడా పొలిటికల్ వర్గాల్లో ఉంది. ఇప్పటికే పిఠాపురం అనేసరికి రకరకాల వివాదం నడుస్తూనే ఉంటుంది.

ఒకానొక దశలో వర్మ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోతారని కూడా ప్రచారం నడిచింది. పార్టీ కోసం కష్టపడిన తాను ఎందుకు గుడ్ బై చెబుతానని వర్మ ప్రశ్నించారు కూడా. అయితే తన ఆవేదనంత పార్టీ కోసమే అన్నట్టు ఇప్పుడు వర్మ ప్రవర్తన ఉంది. దీనిపై టిడిపి నాయకత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## గౌ రెడ్డి పల్లి ఉన్నత పాఠశాలను తనిఖీ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 17పదో తరగతి పరీక్షలకు ప్రతి పరీక్షకు పరీక్షకు మధ్య 4 రోజుల సమయం ఉన్నందున, ఆ సమయాన్ని వృథా చేయకుండా ప్రతి పరీక్షకు పూర్తిస్థాయిలో సంసిద్ధం కావాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంతోష్ విద్యార్థులకు సూచించారు.మంగళవారం తెలకపల్లి మండల పరిధిలోని గౌ రెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూనివారం నిర్వహించిన మొదటి తెలుగు పరీక్షను ఎలా రాశారని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు రాస్తున్నా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. కష్టపడి చదివిన విషయాలను ప్రశాంతంగా, ఆసక్తితో రాస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.పరీక్షలకు సమయపాలన చాలా ముఖ్యమని పేర్కొంటూ, విద్యార్థులు ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ప్రశ్నపత్రంలో సులభమైన ప్రశ్నలకు ముందుగా సమాధానాలు రాయడం ద్వారా సమయం ఆదా చేసుకోవచ్చని చెప్పారు.అలాగే హాల్ టికెట్ నంబర్, ప్రశ్న నంబర్లను సరిగా నమోదు చేసి, ఒకటికి రెండు సార్లు పరిశీలించుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ముఖ్యమైన అంశాలను అండర్‌లైన్ చేస్తూ, సంక్షిప్తంగా సమాధానాలు రాయాలని చెప్పారు.గైడ్లపైఆధారపడకుండా, స్వయంగా అర్థం చేసుకున్న విషయాలను రాయడానికి ప్రయత్నించాలని



విద్యార్థులను కలెక్టర్ ప్రోత్సహించారు.ఏ ప్రశ్నను వదలకుండా జాగ్రత్తగా సమాధానాలు రాయాలని, పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటివని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షలను బాగా రాసి తమ తల్లిదండ్రులు, పాఠశాలలు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ కోరారు.సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చేశారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట వివిధ మండల స్థాయి అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## మహిళా ఉద్యోగులకు డబ్ల్యూజేఐ ఘన సన్మానం



ఖమ్మం, మార్చి 17 (విజన్ ఆంధ్ర) అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బాగంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) అధ్వర్యంలో జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ మహిళ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ లో డీపీయార్వో గౌష్ పాషాతో కలిసి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, జిల్లా కో కన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి తదితరులు, టైపిస్ట్ కొమ్ము ప్రవల్లిక, ఆఫీస్ సబార్డినేట్ సత్తెనపల్లి మంగలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి, చీరెలను, మేమేంటోలను అందజేశారు. వారి సేవలను కొనియాడారు. సమాచార శాఖా మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించిన డబ్ల్యూజేఐ ప్రతినిధులను డీపీయార్వో గౌష్ పాషా ప్రత్యేకంగా అభినందించారు.

## మీ సాయం మాకక్కర లేదు..

వాషింగ్టన్,మార్చి17 : హోర్ముజ్ జలసంధిలో ముడి చమురు రవాణాకు రక్షణగా యుద్ధ నౌకలను పంపించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభ్యర్థనను పలు దేశాలు తిరస్కరించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశంలో ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ విషయంలో తమకు ఎవరి సాయం అవసరం లేదని అన్నారు. 'మాకు ఎవరి అవసరమూ లేదు. అమెరికా శక్తిమంతమైన దేశం. మా మిలిటరీ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనది' అని వ్యాఖ్యానించారు. యుద్ధ నౌకలను పంపించాలన్న ట్రంప్ అభ్యర్థనపై నాటో దేశాలు ఆచితూచి స్పందించిన విషయం తెలిసిందే. యుద్ధ నౌకలను పంపే విషయమై చర్చలు జరుగుతున్నాయని యూకే పేర్కొంది. జపాన్ కూడా దాదాపుగా ఇదే ప్రకటన చేసింది. తమకు యుద్ధ నౌకలను పంపే యోచనే లేదని ఆస్ట్రేలియా స్పష్టం చేసింది. అసలు తమను ఈ విషయమై ఎవరూ సంప్రదించలేదని కూడా ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ పేర్కొన్నారు. ఇక ట్రంప్ అభ్యర్థనను జర్మనీ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. యుద్ధం ప్రారంభించే ముందు అమెరికా గానీ ఇజ్రాయెల్ గానీ తమను సంప్రదించలేదని జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిక్ మెర్జ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమకు కొన్ని చట్టపరమైన పరిమితులు ఉన్నాయని చెప్పారు. ఐక్యరాజ్య సమితి, ఐరోపా సమాఖ్య, నాటో నుంచి తమకు అనుమతులు లేవని చెప్పారు. ఇరాన్ విషయంలో నాటో దేశాల నుంచి తాను ఆశించిన స్పందన లేకపోవడంతో ట్రంప్ గతంలోనూ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమిలో భాగమైనా కూడా వారు అమెరికాకు సాయం చేసేందుకు ముందుకు రావట్లేదని అన్నారు. సమిష్టి రక్షణ బాధ్యతను పట్టించుకోవట్లేదని విమర్శించారు. హోర్ముజ్ జలసంధిని పట్టించుకోకపోతే నాటో దేశాల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని కూడా హెచ్చరించారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడికి యుద్ధ నౌకలను పంపాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్ర దేశాలతో పాటు చైనా తోసిపుచ్చాయి. నాటో కూటమి కూడా ముందుకురాలేదు. ఈ దేశాలు నౌకలను పంపినా, పంపకపోయినా అన్ని విషయాలను గుర్తుంచుకుంటామని ట్రంప్ బెదిరింపు ధోరణిలో మాట్లాడిన సంగతి తెలిసిందే. తన చైనా పర్యటననూ వాయిదా వేసుకుంటానని హెచ్చరించారు.

## రాష్ట్రంలో 14వేల టన్నుల ఎల్పీజీ గ్యాస్

కొరత రాకుండా చూడాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. గ్యాస్ సరఫరా అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్టీజీఎస్ నుంచి కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు ఉన్నట్లు చెప్పారు. ఈ కేవైసీ, ఓటీపీల ద్వారా సిలిండర్ల డైవర్షన్ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్ లభ్యత పెరిగేలా చూడాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉత్పత్తి పెంపు, మెరుగైన పంపిణీ జరిగేలా చూడాలని సమీక్షకు హాజరైన సీఎస్ సాయిప్రసాద్, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ ప్రతినిధులకు సూచించారు. సిటీ గ్యాస్ డిస్టిబ్యూషన్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించాలని.. కేజీ బేసిన్ గ్యాస్‌ను పైప్డ్ నెట్‌వర్క్ ద్వారా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. సీఎన్జీ, పీఎన్జీల వినియోగం గరిష్ఠంగా పెంచాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు సిద్ధంగా ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు. ప్రజలు ప్యానిక్ అవకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈకేవైసీ, ఓటీపీల ద్వారా గ్యాస్ సిలిండర్ల డైవర్షన్ లేకుండా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్స్ స్టాక్‌లను పెంచేలా చూడాలని ఆదేశించారు. గ్యాస్ కంపెనీలు స్వల్పకాలికంగా ఉత్పత్తి పెంచి, మెరుగైన పంపిణీ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ÷ాష్ట్రంలో సిటీ గ్యాస్ డిస్టిబ్యూషన్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీలోని కేజీ బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసేలా చూడాలని పేర్కొన్నారు

## జనగణనపై పూర్తి అవగాహనతో ముందు కెళ్లాలి

### శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్:మార్చి 17 : జనగణ న-2027 కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని స్పష్టమైన అవగాహనతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులకు సూచించారు.2027 జనగణ న పై అధికారులకు కలెక్టరేట్ లోని మర్రి చిన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఈనెల 15 నుండి చార్జ్ ఆఫీసర్లు, అదనపు ఛార్జ్ అధికారులు, జిల్లా అదనపు సెన్సెస్ అధికారులకు శిక్షణ తరగతు లు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి మంగళవారం హాజరైన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జన గణన కోసం సూచించిన ఆప్ రిజిస్ట్రేషన్,పనితీరు తదితర అంశాలపై స్పష్టమైన అవగా హన కలిగి ఉండాలన్నారు.

# మూడో ప్రపంచ యుద్ధం తెచ్చేందుకు ట్రంప్ కుట్రలు

## యుద్ధాన్ని వెంటనే నిలిపి ప్రపంచ శాంతిని కాపాడాలి

## సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




సూర్యాపేట మార్చి 17: (విజన్ ఆంధ్ర)ప్రపంచ దేశాలను తన గుప్పిట్లో ఉంచుకునేందుకు అమెరికా అధ్యక్షులు డోనల్డ్ ట్రంప్ మూడో ప్రపంచ యుద్ధానికి కుట్రలు చేస్తున్నాడని యుద్ధాన్ని వెంటనే నిలిపి వేసి ప్రపంచ శాంతిని కాపాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఇరాన్పై అమెరికా యుద్ధంతో పాటు కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి రాఘవాప్లాజా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ సంస్థలను తన వశం చేసుకునేందుకు ట్రంప్ యుద్ధానికి తెరలేపాడన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ స్వార్థంతో చేసే స్వార్థపూరిత ఆలోచనలను ప్రపంచ దేశాలు ఖండించాలన్నారు. నేడు జరుగుతున్న యుద్ధంలో లక్షలాది మంది మరణిస్తున్నారని ఎంతో మంచి చిన్నారులు మరణించడమే కాకుండా క్షతగాత్రులుగా, వికలాంగులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు నిరసన తెలపాల్సిన అవసరముందన్నారు. యుద్ధంపై మన దేశ ప్రధాని మోదీ నోరు మెదపకనే గ్యాస్ ధరలు పెరిగాయన్నారు. తక్షణమే మోదీ నోరు విప్పి ప్రపంచశాంతిని కాపాడాలన్నారు. దేశ వ్యాప్తంగా సీపీఐ నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సూర్యాపేటలో యుద్ధానికి వ్యతిరేకంగా పెంచిన ధరలకు నిరసనగా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోసిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు రేగటి లింగయ్య, ఎండి పాషా, పోదిల వెంకటమ్మ, దేశ గాని హేమలత, ఐతరాజు లింగయ్య, అయితగాని కామేష్, రెడ్డీ మల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్నుతో పాటు ఇప్పుడు కంప్యూటర్ పరిజ్ఞానం కూడా ప్రతి విద్యార్థికి ఆయుధం

## ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చి 17 హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి , విద్యార్థికి ల్యాప్‌టాప్ పంపిణీ చేయడం జరిగింది. తాడూరు మండలం పర్వతాయపల్లి గ్రామానికి చెందిన సాంబ కవిత, ఇబ్రహీంపట్నంలోని శ్రీ దత్తగ్రూప్‌ఆఫ్‌ఇన్‌స్టిట్యూషన్స్‌లో బి.టెక్ 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థికి ల్యాప్‌టాప్‌ను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్యార్థులు తమ భవిష్యత్తును మరింత మెరుగుపరుచుకోవాలని, కుటుంబానికి మరియు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

# బ్లాక్ మార్కెట్ సిలిండర్ల విక్రాయులపై పౌరసరఫరాల అధికారుల ముమ్మర తనిఖీలు

## -- పది సిలిండర్లు స్వాధీనం చేసుకున్న అధికారులు




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 17 విజన్ ఆంధ్ర జిల్లాలో గృహ అవసరాలకు సంబంధించిన వంట గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగం, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు జిల్లా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల సందర్భంగా అడ్డాకల్, మూసాపేట పోలీస్ స్టేషన్ పరిధుల్లో గృహ వినియోగానికి కేటాయించిన గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించి, మొత్తం 10 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్ తెలిపారుస్వాధీనం చేసిన సిలిండర్లను అడ్డాకల్ లో మా బాలాజీ భారత్ గ్యాస్ గ్రామీణ వితరణ కేంద్రానికి భద్రపరిచేందుకు అప్పగించారు. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ వినియోగం, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆయన తెలిపారు

# కట్ట మైసమ్మ తల్లి కిబోనం చెల్లించిన ముదిరాజ్ లు

చింతకాని మార్చి 17 విజన్ ఆంధ్ర ఖమ్మం జిల్లా చింతకాని గ్రామంలో ముదిరాజులు మత్స్య శాఖ అధ్యక్షులు జలగ బోయిన కృష్ణ ఆధ్వర్యంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన భక్తులు మత్స్య సహకార సంఘం సభ్యులు మంగళవారం చింతకాని కట్ట మైసమ్మకు బోనాలు చెల్లించే కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో డప్పు చప్పుళ్ళ మధ్య నృత్యం చేసుకుంటూ కట్ట మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి బోనంతోపాటు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు జలగన బోయిన కృష్ణ మాట్లాడుతూ గ్రామ గ్రామ ప్రజలందరూ సుభక్షంగా సిరి సంపదలతో వర్ధిల్లాలని ముదిరాజు సామాజిక వర్గం ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తానని నమ్మకానికి ప్రతీక ముదిరాజ్ లు అని ముదిరాజుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భవిష్యత్తులో ఇదే సాకారం అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు. బోనాల చెల్లింపు కార్యక్రమంలో పూజారులు ప్రత్యేక పూజలు చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ

## హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్



"హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 17 ( విజన్ ఆంధ్ర ) : ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా దామెర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో స్త్రీలు, జనరల్ మెడిసిన్, ఎముకలు కీళ్లు, కంటి, దంత, పిల్లల వైద్య నిపుణులు పాల్గొని వైద్య సేవలను అందించారు. వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు ఉచిత సేవలు అందిస్తుండగా ఓపి విభాగం తదితర సేవలను కలెక్టర్ పరిశీలించారు. 375 మంది కీ వైద్య పరీక్షలు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి నమోదు, ఫార్మసీ, షోరూం లని కలెక్టర్ సందర్శించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను గురించి వైద్యులు సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్యులతో వైద్య శిబిరం ఏర్పాట చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, దామెర తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, స్థానిక సర్పంచ్ కల్పన, వైద్యాధికారులు డాక్టర్ మహేంద్ర, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ శాంతి ప్రియ, డాక్టర్ ఎస్ కే జాస్మిన్ మెహర, డాక్టర్ ప్రమోద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించాలి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 17,(విజన్ ఆంధ్ర)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండలం దేవాపూర్ గ్రామపంచాయతీని సందర్శించి నర్సరీ, పారిశుధ్యం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని తెలిపారు. గ్రామంలోని మార్కెట్ ప్రాంతాన్ని సందర్శించి పరిశుభ్రత నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సందర్శించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేసి మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించి ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీల హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఆర్.ఐ., పంచాయతీ కార్యదర్శి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లి అభివృద్ధి పనులపై ఫోకస్ పెంచాలి

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 17రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం అచ్చంపేట నియోజకవర్గంలోని కొండారెడ్డిపల్లిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యామ్ ప్రసాద్ లాల్, జిల్లా పరిషత్ సీఈఓ, కొండారెడ్డిపల్లి అభివృద్ధి పనుల ప్రత్యేక అధికారి దేవ సహాయం లతో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో సాయంత్రం సమీక్ష నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులన్నింటిని అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ., నిర్దేశిత సమయంలో గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మంజూరు చేసి చేపట్టిన అభివృద్ధి పనులన్నింటినీ పూర్తిచేయాలనిఅధికారులను కలెక్టర్ఆదేశించారు. అంతకుముందు, గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా మంజూరైన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్ ఏటీసీ సెంటర్ పాలిటెక్నిక్ కళాశాలకు అవసరమైన 5 ఎకరాల భూమిని వెంటనే నిర్మాణ పనులకు అప్పజెప్పాలని, వంగూరు తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో శిథిల వ్యవస్థలో ఉన్న పాఠశాలనుడిస్మెంటేషన్ ప్రక్రియను పూర్తి చేసి పాఠశాల నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలని రానున్న వేసవికాలం సెలవుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడి నూతన భవన నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంక్ భవనానికి ఆధునిక పనులనుపూర్తిచేయాలన్నారు. గ్రామంలో ఇదివరకే మంజూరై నిర్మాణాల్లో ఉన్న పనులన్నీ రానున్న 2 మాసాల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. పనుల్లో ఏమన్నా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని అధికారికంగాపరిష్కరించుకొని, పనులను అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్, జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయం, ఈఈ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విజయ్ కుమార్, డిపిఓ శ్రీరాములు, సిపిఓ సుజాత,వంగూర్ తాహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తుల ఆధారంగా దేశవ్యాప్తంగా సమగ్ర కుల జనగణన చేపట్టాలి

## -- మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

## -- తెలంగాణ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 16 విజన్ ఆంధ్ర కుల వత్తుల ఆధారంగా దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టాలని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. డిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ కల్చురి అసోసియేషన్స్ (ఫీ×ఖా) ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్, కర్ణాటక మాజీ మంత్రి మాలికయ్య గుత్తేదార్, జేడీఎస్ నాయకులు బాల్ రాజ్ గుత్తేదార్, ఫీ×ఖా అధ్యక్షులు కుమార్ గౌడ్ అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ , తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో కులవృత్తుల సంక్షేమం కోసం చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. భారతదేశంలోనే మొదటిసారి జరుగుతున్న కుల జనగణనలో అన్ని కులవృత్తులను ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని, కులవృత్తి పరంగా సమగ్ర జనగణన చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో గౌడ్, కర్ణాటకలో ఈడిగ, ఆంధ్రప్రదేశ్‌లో శెట్టి బలిజ, ఈడిగ, తమిళనాడులో నాడార్, కేరళలో బిల్లవ, జైశ్వాల్, హల్వాడియ మొదలైన వివిధ పేర్లతో ఉన్న గౌడ్ సమాజాన్ని "కలాల్" పేరుతో ఒకే కులంగా జనగణన చేయాలని సూచించారు. ఇలా చేస్తే ప్రతి వృత్తిలో ఎంత మంది ఉన్నారో, వారి ఆర్థిక స్థితి ఏమిటో స్పష్టంగా తెలుస్తుందన్నారు. తెలంగాణ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని సమావేశం తీర్మానించింది. యాదవులకు గొర్రెలు, ముదిరాజ్‌లకు చేపపిల్లలు ఉచితంగా పంపిణీ చేయడం, గౌడ్ సమాజానికి నీరా పాలసీ, వైన్ షాపుల్లో రిజర్వేషన్లు, చెట్టు పన్ను రద్దు, ఉచిత ఎఖీ లైసెన్సులు వంటి కులవృత్తి ఆధారిత సంక్షేమ పథకాలను అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ నీరా పాలసీని ప్రవేశపెట్టాలని, పామ్ ట్రీస్ (కొబ్బరి, జీలుగ, ఈత, తాటి చెట్ల)ను పెంచాలని మరియు వాటి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారి నాయకత్వంలో వ్యవసాయ రంగాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపిందని, కులవృత్తులపై ఆధారపడిన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణలో అమలైన ఈ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల్లో లేవని, వాటిని దేశవ్యాప్తంగా విస్తరించాలని తెలంగాణ మోడల్ గా అమలు చేయాలని కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# మొక్కజొన్న రైతులకు కొరకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి17 మార్చి సిద్ధిపేట జిల్లా కేంద్రంలోగలరైతులుమొక్కజొన్న రైతుల సౌకర్యార్థం ఈరోజు హుస్నాబాద్ మార్కెట్ యార్డులో మొక్కజొన్న పొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని మొక్కజొన్న రైతులు ఉపయోగించుకోవాలని రాష్ట్ర రవాణా మరియు బీసీసంక్షేమశాఖమాత్యులు పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు మొక్కజొన్న కొనుగోలుపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ మరియు సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి తో మాట్లాడిరైతులుపండించిన మొక్కజొన్న అమ్మకానికి ఇబ్బంది కలగకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుండి కనీస మద్దతు ధరతో మొక్కజొన్నను కొనుగోలు చేయాలని కోరగా వెంటనే స్పందించిన సహచర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఈరోజునుండిమొక్కజొన్నను కొనుగోలు చేసేందుకు అనుమతివ్వగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంతిరుపతి రెడ్డి, మరియు మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మీలు, బొలిశెట్టి శివయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, మార్క్ఫెడ్ అధికారులతో కలిసి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్నల కొనుగోలు ప్రారంభించారనిఅదేవిధంగా రైతులకు ఇబ్బంది కలుగకుండా జిల్లా వ్యాప్తంగా మరియు రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే పూర్తిస్థాయిలోమొక్కజొన్న కొనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందరాదని ఆ ప్రకటనలోరాష్ట్రమంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# అస్పత్రికి వచ్చే వారికీ సత్వర వైద్య సేవలు అందించాలి

## -జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 17,(విజన్ ఆంధ్ర):వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన జనరల్ హాస్పిటల్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కలెక్టర్ హాస్పిటల్ లోని ఓపి వార్డు, ఏఎంసీ, ఐసీయూ, పిడియాట్రీషియన్, ఎస్ఎన్సియు, జనరల్ మెడికల్ వార్డు, ఆలనా సెంటర్, ప్రతి వార్డులు తిరుగుతూ వైద్యం కోసం వచ్చిన పేషెంట్లు, వారి బంధువులతో స్వయంగా మాట్లాడారు, హాస్పిటల్ లో అందిస్తున్న సేవలు, ఆహారం తదితర అంశాలపై ఆరా తీశారు. కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ లకావత్, డాక్టర్ జగదీష్, డాక్టర్ హర్షవర్ధన్, తదితరులు ఉన్నారు.

# నిర్మాణపనులుత్వరితగతిన పూర్తి చేయండి

## జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్



ఊట్కూర్, మార్చి 17 ( విజన్ ఆంధ్ర) ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మిస్తున్న భవనాల నిర్మాణ పనులు త్వరితగతినపూర్తిచేయాలని నారాయణపేట జిల్లా సెక్టోరల్ అధికారి పెద్దింటి శ్రీనివాస్ సూచించారు. మంగళవారం ఊట్కూర్ మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి రికార్డులు పరిశీలించి నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టాలన్నారు. నిడుగుర్తి పాఠశాలలో తనిఖీలుమండలంలోని నిడుగుర్తి ఎంపీయూపీ ఎస్,పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న భవనంపనులను సెక్టోరల్ పరిశీలించారు. నిర్మాణ పనులలో వేగం పెంచి, వెంటనే పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని నాలుగవ తరగతి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఏజెన్సీ వారు కచ్చితంగా ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే వంట చేయాలని, నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. పాఠశాలకు పదవ తరగతి విద్యార్థులు ఎంతమంది హాజరయ్యారనే వివరాలను అక్కడి ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుసుమ, ఉపాధ్యాయులు రాములు, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

